



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 13 మే 2025 పేజీలు 11


## ప్రతి పేదవాడికి ఆత్మ స్థైర్యాన్ని కల్పించే విధంగా వైద్య సేవలు...

### ★రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



పరిగి, మేజర్ న్యూస్ (మే 12)ః ప్రతి పేదవాడికి ఆత్మ స్థైర్యాన్ని కల్పించే విధంగా వైద్య సేవలు ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం పరిగి పట్టణ కేంద్రంలో రూ.27 కోట్ల నిధుల వ్యయంతో 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా నిర్మించే పనులకు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, శాసన సభ్యులు టి. రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, ఆర్యవైశ్య ఫెడరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాతలతో కలిసి మంత్రి దామోదర రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ...రెండేండ్లలో కొత్త హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చి, పరిగి ప్రజలకు వైద్య సేవలు విస్తరిస్తామన్నారు. మిగతా 2లో

సైకో, శాడిస్టు మాటలకు

## కట్టుబడి ఉన్నా...

- కాంగ్రెస్ పాలన తుగ్లక్ పాలనలా ఉంది
- మంత్రులు, అధికారుల మధ్య సమన్వయం లేదు
- అబద్దాలు ఆడి, అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు
- మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్



మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 12)ఃకాంగ్రెస్ పాలన తుగ్లక్ పాలనలా ఉందని అన్నానని, రెక్క ముక్కలు చేసుకొని నిర్మించుకున్న ఇండ్లను కూల్చొద్దని కోరితే ఎవరి మాట వినను, నేను అనుకున్నదే చేస్తానని అంటే సైకో కాకపోతే ఏమి అనాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మంత్రులను, అధికారులను కలిస్తే కూల్చివేతలు ఆపుతామని చెప్పి ఆపడం లేదన్నారు. ఇలాచేస్తే శాడిస్టు అనకుంటే ఏమి అనాలని, కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు కట్టబడి ఉన్నానని ఈటల రాజేందర్ అన్నారు. ఆయన తన నివాసంలో సోమవారం నాయకులు, కార్యకర్తలతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..... మిగతా 2లో

## అధికారులు చర్యలు తీసుకోవాలి



మణికొండ మేజర్ న్యూస్ (మే 12)ః అధికారులు చర్యలు తీసుకొని కాలనీని పరిశుభ్రంగా ఉండాలని కౌన్సిల్ సభ్యులు అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని చాలా చోట్ల రోడ్లపై చెత్త కుప్పలు కుప్పలుగా పేరుకుందని, ఇండ్ల మధ్య ఉన్న వ్యర్థాలను త్వరగా తొలగించాలని ది సిటిజన్స్ కౌన్సిల్ మున్సిపల్ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు తది [illegible] పాల్గొన్నారు.

## సంజీవని వనాన్ని సందర్శించిన.. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 12):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రంగూడలో నిర్మితమైన సంజీవని వనంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి వచ్చాయి. దీనితో, ఆమె ఆకస్మికంగా వనాన్ని సందర్శించి, అక్కడి పరిస్థితిని సమీక్షించారు. స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రజల నుండి నేరుగా సమాచారం తీసుకున్న ఆమె, వనంలో నెలకొన్న సమస్యలను అధికారులతో చర్చించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం, పార్క్ నిర్వహణ, వనంలో సౌకర్యాల విషయంలో ప్రజల అభ్యంతరాలను సీరియస్‌గా పరిగణలోకి తీసుకున్నారు. ఈ సందర్శనలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, గుర్రం సాయికిరణ్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు సమైక్య జ్యోతి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లకు 700 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 12) ః చేవెళ్ల మండలానికి 500, మున్సిపల్ పరిధిలోని వార్డులకు 200ఇందిరమ్మ ఇ ళ్ల చొప్పున మంజూరయ్యాయని చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ అన్నారు. సోమవారం చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల ధరల నియంత్రణ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... లబ్దిదారుల ఎంపిక పూర్తయిందని, త్వరలో జాబితా ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఇళ్లు మంజూరైన లబ్దిదారులు వెంటనే పనులు ప్రారంభించేలా చూడాలని సూచించారు. తక్కువ ధరలో నిర్మాణాలు ఎలా పూర్తి చేయాలో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. స్థానిక వాగుల్లో ఇసుక వాడుకునే వెసులుబాటు కల్పించనున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో తహసీల్దార్ కృష్ణయ్య, ఎంఈవో పురన్‌దాస్, ఈసీ రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

# ప్రతి పేదవాడికి ఆత్మ స్థైర్యాన్ని కల్పించే విధంగా వైద్య సేవలు...



**మొదటిపేజీ తరువాయి...** అన్ని రకాల స్పెషాలిటీ వైద్య సేవలు ఇక్కడ అందుబాటులోకి వస్తాయని మంత్రి తెలిపారు. డయాలసిస్ సెంటర్‌లో బెడ్లు, మిషన్ల సంఖ్యను పెంచి కిడ్నీ పేషెంట్లను ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. పరిగిలో ట్రామాకేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయబోతున్నామని దీనివల్ల ఎంతో మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర అత్యవసర సమయాల్లో ప్రజల ప్రాణాలు కాపాడేలా అత్యాధునిక వసతులతో ట్రామా కేర్ సెంటర్లు అభివృద్ధి చేయబోతున్నట్లు మంచి తెలిపారు. అంబులెన్స్‌ల సంఖ్యను పెంచి, అత్యవసర సేవలను అందించేందుకు పది నిమిషాలకు తగ్గిస్తున్నామని ఆయన అన్నారు. ఇటీవలే 213 కొత్త అంబులెన్స్ లను గౌరవ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని, భవిష్యత్తులో మరిన్ని అంబులెన్స్‌లను అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి పేర్కొన్నారు. పరిగిలో నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలని స్థానిక శాసనసభ్యులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా తప్పకుండా పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో గతేడాది 16 కొత్త నర్సింగ్ కాలేజీలను ప్రారంభించుకున్నామని, గ్రామీణ ప్రాంత యువతీ, యువకులకు నర్సింగ్ విద్యను అందించి, దేశ, విదేశాల్లో ఉద్యోగావకాశాలు పొందేలా ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. గతేడాది 6956 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేశామని మరో 2300ల పైచిలుకు పోస్టుల భర్తీ ప్రక్రియ మరో నెల రోజుల్లో పూర్తవుతుందని మంత్రి పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ బీపీ, షుగర్, క్యాన్సర్ రోగుల సంఖ్య పెరుగుతున్నదని, వీరికి వైద్యం అందించేందుకు అన్ని జిల్లాల్లో ఎన్‌సీడీ క్లినిక్స్ ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. త్వరలో 4 రీజనల్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నామని ఆయన తెలిపారు. ముఖ్యంగా ప్రజలు తమ ఆహారపు అలవాట్లు, దినచర్యలో మార్పులను సరిదిద్దుకోవాలని, బీపీ, షుగర్ బారినపడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ హాస్పిటళ్ల రూపు రేఖలను మార్చడానికి బ్రాండింగ్ కార్యక్రమాన్ని చేపట్టామని, ఈ కార్యక్రమం ద్వారా మరింత ఆకర్షణీయంగా, ఆహ్లాదకరంగా హాస్పిటళ్లను అభివృద్ధి చేసి, పేషెంట్లకు మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తామని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సామాజికంగా, ఆర్థికంగా, విద్యా పరంగా ఎదిగినప్పుడే అభివృద్ధి చెందినట్లని మంత్రి అన్నారు. కుల గణన సర్వే నిర్వహించి 75 అంశాలతో కూడిన సమాచారాన్ని సేకరించడం జరిగిందని ఆయన అన్నారు. కులాలకు అతీతంగా సామాజిక న్యాయం జరుగాలి అనే నేపథ్యంలో వర్గీకరణకు అసెంబ్లీలో ఆమోదించడం జరిగిందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ....అత్యాధునిక వసతులతో నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలన్న ఉద్దేశంతో 30 పడకల సి హెచ్ సి నుండి 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా స్థాయి పెంచుట కొరకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజా నరసింహ గారి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే మంత్రి గారు స్పందించి ఆస్పత్రి నిర్మాణానికి రూ .27 కోట్లను మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గ ప్రజల తరఫున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఐదు కోట్లతో 30 పడకల ఆసుపత్రికి నిర్మించడం జరిగిందని అత్యవసర చికిత్స గురించి మరియు డయాలసిస్ ఇలాంటి ఆధునిక సదుపాయాలు కల్పించుటకు పేద ప్రజలకు మెరుగన్న వైద్యం అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఆరోగ్య శాఖ మంత్రి సహకారంతో ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గారిని డయాలసిస్ 5 బెడ్ లను కేటాయించాలని కోరారు. ఈ మధ్యకాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకుని మరణిస్తున్నారని, అందులో ఎక్కువ శాతం మంది సరైన సమయంలో చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ హాస్పిటల్ నిర్మాణం పూర్తయితే ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, ఆర్డీవో వాసు చంద్ర, డిఎం హెచ్‌ఓ వెంకటరమణ, డి సి హెచ్‌ఓ ఆనంద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, పిఎసిఎస్ చైర్మన్ లు పరశురాం రెడ్డి, యాదవ రెడ్డి, తహసిల్దార్ ఆనంద్, ఎంపీడీవో ఖరీం లు పాల్గొన్నారు.

# గురుకుల ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలి

★ఉద్యోగ ఉపాధ్యాయ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆవుల సైదులు ★ఐఏఎస్ అధికారుల కమిటీకి వినతి

కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 12): గురుకుల ఉద్యోగ, ఉపాధ్యాయ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని ఐఏఎస్ అధికారుల కమిటీ చైర్మన్ నవీన్ మిట్టల్‌కు తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల ఉద్యోగ,ఉపాధ్యాయ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల సైదులు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో గుర్తింపు పొందిన అన్ని ఉద్యోగ సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడంతో పాటు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందించాడానికి ముగ్గురు ఐఏఎస్‌ల కమిటీ ఏర్పాటు చేసిందని సైదులు తెలిపారు. సోమవారం సచివాలయంలో కమిటీకి నివేదిక అందించడంతో పాటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడం జరిగిందన్నారు. దీనితో కమిటీ చైర్మన్ సావదానంగా విని సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఇట్టి నివేదికను ప్రభుత్వానికి అందింజేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.



కార్యక్రమంలో సంఘం ప్రధానకార్యదర్శి పోలు జోసెఫ్, ఆవ మల్లయ్య, నాగరాజు, రావుల శ్రీను, సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## స్వామీవారి కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

▶▶ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్

▶▶ ఉట్లపల్లిలో చెన్నకేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొన్న ఈటల



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 12): భగవంతుని కరుణ కటాక్షాలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం కందుకూరు మండలం ఉట్లపల్లి గ్రామంలో శ్రీలక్ష్మి చెన్నకేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు భగవంతుని నామస్మరణతో ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మణ్, మండల అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి, వెంకటేష్ ముదిరాజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రిని అవమానపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలి

★ పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బీజేపీ నాయకులు



కందుకూరు,మేజర్‌న్యూస్ ( మే 12): దేశ ఔనత్యాన్ని, ప్రధానమంత్రిని అవమానపరిచిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు జిట్ట రాజేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి డిమాండ్ చేశారు. గణేష్ నాయక్ అను వ్యక్తి ప్రధానమంత్రి నరేంద్రమోడి అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ కాళ్లమీద పడి యుద్ధం ఆపమన్నట్లు పోటీ క్రియేట్ చేసిన సోషల్‌మీడియాలో వైరల్ చేస్తున్న వ్యక్తిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సోమవారం స్థానిక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సురసాని భూమిరెడ్డి, నాయకులు భవాని నరేందర్ గౌడ్, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

సైకో, శాడిస్టు మాటలకు

# కట్టుబడి ఉన్నా...

**మొదటిపేజీ తరువాయి...** మంత్రులు, అధికారుల మధ్య సమన్వయం లేదన్నారు. పరిపాలన మీద రేవంత్ రెడ్డి పూర్తిగా పట్టుకోల్పోయారని విమర్శించారు. అమలు కానీ హామీలు ఇచ్చి, ప్రజలను ఇబ్బంది పెడుతున్నారన్నారు. మూడు తరాల నుంచి అల్వాల్, కూకట్‌పల్లి, బాలాజీనగర్ తదితర ప్రాంతాల్లో నివసించడానికి నిర్మించుకున్న చిన్న చిన్న ఇళ్లతో పాటు బహుళ అంతస్తుల భవనాలకు నోటీసులు ఇచ్చారని తెలిపారు. విదేశాల్లో ఉండగా సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబితే ప్రజలు నమ్ముతారని వ్యాఖ్యానించారని, ఆ వీడియోను బయటపెడుతామన్నారు. అబద్దాలు ఆడి, అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని తెలిపారు. రుణమాఫీకి రూ.40వేల కోట్లు ఎక్కడి నుంచి వస్తాయని అడిగితే ఒక ఏడాది మేం కడుపు కట్టుకుంటే పెద్ద విషయమేమి కాదని వాఖ్యానించారని తెలిపారు. ఇందుకు సంబంధించిన రికార్డులు అన్ని మా వద్ద ఉన్నాయన్నారు. తాను ఎక్కడికైనా అప్పు కోసం వెళితే చెప్పులు కూడా ఎత్తుకొని పోతాడేమో అనుకుంటున్నారని, అప్పు పుట్టడం లేదని చెప్పి రేవంత్ రెడ్డి తెలంగాణ పరువును బజారుకీడ్చారని విమర్శించారు. అప్రజాస్వామికంగా దాడులకు దిగడం కాదని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. నిఘా వర్గాల ద్వారా ప్రజలు ఏమి కోరుకుంటున్నారు...?తమ చర్యల ద్వారా ప్రజలను ఎలా ఇబ్బందులు పెడుతున్నారో తెలుసుకుని ప్రజలకు మేలు చేయాలని,హామీల అమలుకు పూనుకోవాలన్నారు.

## టీజీ ఎంసెట్లో అగ్రికల్చర్ ఫార్మసీలో రాష్ట్రస్థాయి 1222 ర్యాంకు సాధించిన హారిక



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 12): ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తెలంగాణ ఎంసెట్ అగ్రికల్చర్ ఫార్మసీలో రాష్ట్ర స్థాయి ర్యాంక్ 1222 దండు హారిక ముదిరాజ్ ను బాలాపూర్ మాజీ కౌన్సిలర్ దండు గణేష్ ముదిరాజ్ శాలువాతో సత్కరించారు. దండు మహేందర్ అనిత దంపతుల కూతురు హారిక అత్యున్నత ర్యాంకు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉన్నత శిఖరాలు అధిరోహించాలని దండు గణేష్ ముదిరాజ్ కోరారు. సెల్ ఫోన్లు చూస్తూ మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని సమాజంలో అన్ని రంగాలలో అవకాశాలను విద్యారంగంలో కూడా రాణించాలని తల్లిదండ్రులు వారి పిల్లలపై దృష్టి పెట్టి చెడుదారులకు వెళ్లకుండా జాగ్రత్తపడి వారికి మంచి భవిష్యత్తు అందించాలని గణేష్ ముదిరాజ్ ఆకాంక్షించారు.

## వీర జవాన్ మురళి నాయక్ నివాళి

"క్యాండిల్ ర్యాలీలో పాల్గొన్న బడంగ్ పేట్ మాజీ మేయర్"



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 12): ఆపరేషన్ సింధూరం లో భాగంగా జరిగిన భారత్ పాకిస్తాన్ మధ్య జరిగిన కాల్పులు వీరమరణం పొందిన వీర జవాన్ మురళి నాయక్ నివాళులర్పించారు.

మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31 డివిజన్లో గ్రీన్ రిచ్ కాలనీ నుండి బడంగ్ పేట్ చౌరస్తా వరకు ర్యాలీలో మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి తో పాటు పలువురు నాయకులు జై జవాన్ జై కిసాన్ నినాదాలతో ఆపరేషన్ సింధూరులో అమరుడైన మురళి నాయక్ నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... అనంతపురం జిల్లా కు చెందిన వీర జవాన్ మురళి నాయక్ భారత్ పాకిస్తాన్ యుద్ధంలో జరిగిన కాల్పులలో మృతి చెందినందుకు క్రొవత్తులతో ర్యాలీ నిర్వహించమన్నారు. అమరుడైన వీర జవాన్ చిత్రపటానికి పూలమాలవేసిన మేయర్ పారిజాత తో పాటు మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యాధికారులు బాధ్యతయుతంగా,

# సేవా దృక్పథంతో పనిచేయాలి....

### ◆రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 12):**

వైద్యాధికారులు బాధ్యతాయుతంగా, సేవా దృక్పథంతో పని చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. సోమవారం ఆయన వికారాబాద్ జిల్లా లో పర్యటించారు. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ కేంద్రంలో 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ సమీపంలో 30 కోట్ల నిధుల వ్యయంతో నిర్మించిన 300 పడకల సౌకర్యం తో కూడిన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, శాసన సభ్యులు టి. రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసి మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభం చేశారు.అనంతరం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రుల, వైద్య కళాశాల నిర్వహణ, మౌలిక సదుపాయాలు, బ్లడ్ బ్యాంక్, వైద్యుల విధుల నిర్వహణ తదితర అంశాలపై వైద్య అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ ... జనాభా ప్రాతిపదికన, ప్రజలకు దూరాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను పునఃపరిశీలించి రోడ్డు భద్రత సమావేశాలను నిర్వహించి బ్లాక్ స్పార్ట్ లను గుర్తించాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. ప్రమాదాలు సంభవించిన క్రమంలో సత్వర వైద్య సేవలు అందించేందుకు ట్రామా కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ఒక్కో దానికి 5.5 కోట్ల నిధులను కేటాయించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. డీఎం హెచ్ఓ, సూపరింటెండెంట్ లు జావాబుదారితనంతో ఉండాలని మంత్రి తెలిపారు. ఆసుపత్రుల్లో సంబంధిత అధికారులు అందుబాటులో లేకుంటే ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని మంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వేతర ఆసుపత్రులను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి మంత్రి ఆదేశించారు. ప్రైవేట్ ఆస్పత్రులు వైద్య పరమైన నిబంధనలకు అనుగుణంగా నడపాలని మంత్రి తెలిపారు. నూతనంగా మంజూరైన వైద్య కళాశాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అధ్యాపకులు, విద్యార్థులు ఇబ్బంది పడకుండా ప్రాధాన్యత క్రమంలో వసతి గృహాలు, సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణాలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న వైద్య కళాశాల, వసతి గృహాలకు సంబంధించి అత్యవసర మరమ్మత్తుల పనులను వెంటనే చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎంఇ డాక్టర్ నరేంద్ర కుమార్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమీషనర్ అజయ్ కుమార్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డీవో వాసు చంద్ర, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి లు ఉన్నారు.



# ప్రజావాణిలో 60 ఫిర్యాదులు స్వీకరణ

### ◆ సత్వర పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు : ఇంఛార్జి అదనపు కలెక్టర్ హరిప్రియ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే12):**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 60 మంది ఫిర్యాదుదారుల వినతులను ఇంఛార్జి అదనపు కలెక్టర్ హరిప్రియ స్వీకరించారు. ఆమెతో పాటు లా ఆఫీసర్ చంద్రావతి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిప్రియ మాట్లాడుతూ, ప్రజావాణిలో అందే ప్రతి ఒక్క దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించాలని, ఆ దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతిదరఖాస్తుపై చేపట్టిన చర్యలను ఆన్లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజావాణి కార్యక్రమం ఓ కీలక వేదికగా నిలుస్తుందన్నారు. అందుకే అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. ప్రజలు ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టాలంటే స్పందన సమయోచితంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా.. శామీర్ పేట కట్ట మైసమ్మ జాతర

**శామీర్ పేట, మేజర్ న్యూస్, (మే,12):**

◆ఎంపీ ఈటల, వజ్రేష్ యాదవ్ ప్రత్యేక పూజలు
◆భక్తులకు అన్నదాన కార్యక్రమం



జాతరలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్

మేడ్చల్ జిల్లా తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని శామీర్ పేట కట్ట మైసమ్మ అమ్మవారి జాతర సోమవారం భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా నిర్వహించబడింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని శ్రద్ధాభక్తులతో పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్ యాదవ్, మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, మాజీ ఎంపిటిసి విల్ సాగరం సుదర్శన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వై.ఎస్. గౌడ్ తదితరులు పాల్గొన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా హాజరై జాతర వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.



పూజ లో పాల్గొన్న వజ్రేష్ యాదవ్

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

### ◆కీసరలో నేడు ప్రత్యేక అవగాహన కార్యక్రమం

**కీసర,మేజర్ న్యూస్, (మే 12 ):**



రైతుల అభివృద్ధి దిశగా శాస్త్రవేత్తల సలహాలు, సాంకేతికత అందించేందుకు "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" పేరిట అవగాహన కార్యక్రమం నేడు కీసర రైతు వేదికలో నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి మాధవి లత తెలిపారు. మంగళవారం ఉదయం 9 గంటలకు కీసర గ్రామ రైతు వేదికలో జరిగే ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి ప్రముఖ శాస్త్రవేత్తలు హాజరుకానున్నారు. వారు పంటల నిర్వహణ, పురుగుమందుల వినియోగ విధానాలు, నూతన వ్యవసాయ సాంకేతికతలపై వివరంగా అవగాహన కల్పించనున్నారు.
కీసర మండల వ్యవసాయ శాఖ అధికారిణి మాధవి లత మాట్లాడుతూ... "రైతులు నేరుగా శాస్త్రవేత్తలతో ముఖాముఖి చర్చలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశమిది. ఇది ఒక అపూర్వ వేదికగా నిలవనుంది. ప్రతి ఒక్క రైతు తప్పకుండా పాల్గొనాలి" అని సూచించారు.

# కొలనుగూడలో ఘనంగా బీరప్ప కామరాతిదేవిల కళ్యాణోత్సవం

## ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 12): మండలంలోని కొలనుగూడ గ్రామంలో బీరప్ప కామరాతిదేవిల కళ్యాణ మహోత్సవం అంగరంగవైభంగా నిర్వహించారు. సోమవారం కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వహకులు ముఖ్య అతిథులకు ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజల్లో ఆధ్యాత్మిక, దైవ పెంపొందుతుందని అన్నారు. భగవంతుని కరుణకటాక్షాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ సురసాని సురేందర్‌రెడ్డి పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్, నాయకులు లక్ష్మీనర్సింహరెడ్డి, కాకి దశరథ ముదిరాజ్, సురసాని రాజశేఖర్‌రెడ్డి, పొట్టి ఆనంద్, లచ్చు నాయక్, గంగాపురం గోపాల్‌రెడ్డి, మస్కు బాబు,ఆదర్ల గణే ష్, సదానంద్ గౌడ్, కాకి రాములు, మేఘనాథ్‌రెడ్డి, దేవిలాల్ నాయక్, శంకర్ తిరుపతి, రామ్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, దర్శన్‌రెడ్డి, జ్ఞానే శ్వర్, బండ బీరప్ప, బండ వేణు, సాంబ శివ, తాళ్ళ కార్తిక్, బొక్క దీక్షత్‌రెడ్డి, మస్కు మహేష్, పెట్రోల్ రవి, కురుమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

## ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 12) : కార్మికులకు వ్యతిరేఖంగా ఉన్న నాలుగు లేబర్‌కోడ్ లను రద్దు చేయడంతో పాటు 29 కార్మిక చట్టాలను పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు. సోమవారం షాద్‌నగర్ పట్టణ ముఖ్య కూడలిలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెకు సంబందించిన గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ కార్మిక హక్కుల సాదనకై నిర్వహించే సార్వత్రిక సమ్మెలో కార్మికశక్తి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు కష్టాల పాలవుతున్నారన్నారు. ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందన్నారు. ఓ వైపు ధరల పెరుగుదల మరోవైపు ఉద్యోగ బద్రత లేకపోవడంతో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, ఇలాంటి క్లిష్ట పరిస్తితుల్లో నిర్వహించే సమ్మెను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి లింగం, నందిగామ మండల కార్యదర్శి గడ్డం జంగయ్య, కేశంపేట మండల కార్యదర్శి గోవిందు, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు చంద్రబాబు, నాయకులు గోపాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్పూర్తి మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ మిద్దె రాములు

## – మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 12): క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగుతూ రాజకీయజీవితంలో అంచెలంచెలుగా ఎదుగుతున్న మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ మిద్దె రాములు యువతకు ఆదర్శమని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు.సమాజానికి మంచిచేయాలన్న తపన, సేవాభావం కలిగినవారు ప్రజల్లో కీర్తించబడతారని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మాజీ ఉపసర్పంచ్, ఉపసర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షులు అన్నెపాక (మిద్దె) రాములు పుట్టినవేడుకలను సోమవారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మిద్దె రాములును శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలోఅవురుపల్లి మాజీ సర్పంచ్ బాలగోని అలివేలుహరిమోహన్‌గౌడ్, అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్,అవురుపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ బాలగోని వెంకటయ్యగౌడ్, ఆమనగల్లు మార్కెట్‌కమిటి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్‌నాయకులు సూధిని శ్రీనివాస్‌రెడ్డి, మసున విష్ణునేత, ఎర్కలి శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కారులో ఊపిరాడక 5యేండ్ల చిన్నారి మృతి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 12): కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామానికి చెందిన ఆఖ్యారి యాదయ్య కుమార్తె అక్షయ (5) ఈనెల 11న ఇంటిముందు ఆపిఉంచిన తమ కారులోకి వెళ్ళి డోర్స్‌లు వేసుకుని కూర్చున్న అనంతరం డోర్స్ లాక్అయి సదరు బాలిక ఊపిరాడక కారులోనే మృతిచెందినట్లు కడ్తాల్ సి.ఐ గంగాధర్ తెలిపారు. ఆలస్యంగా గమనించిన కుటుంబీకులు సోమవారం కడ్తాల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ గంగాధర్ తెలిపారు.



బాలిక మృతి వివరాలు తెలుపుతున్న కడ్తాల్ సి.ఐ గంగాధర్

# మిషన్ భగీరథ పనులను పర్యవేక్షించిన సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 12): బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రం గూడ లో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మిషన్ భగీరథ పనులను సోమవారం పరిశీలించారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో మంజూరైన నిధులతో నిర్మితమైన భగీరథ ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులను ఆమె పరిశీలించి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దాహార్తి తీర్చడానికి ముందస్తు చూపుతో మాజీ ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పథకం లో చేపట్టిన పనులు అలాగే ఉన్నాయని మిషన్ భగీరథ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సబితా ఇంద్రారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి గుర్రం సాయి కిరణ్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు సమైక్య జ్యోతి అశోక్, గుర్రం గూడ గ్రామానికి చెందిన పలువురు నాయకులు మహిళలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో మున్సిపల్‌లో బిజెపి నూతన కమిటి సమావేశం



మణికొండ మేజర్ న్యూస్ (మే 12)ః మణికొండ మున్సిపల్‌లోని బిజెపి రాష్ట్ర పిలుపుమేరకు మణికొండ మున్సిపల్‌లోని బిజెపి నూతన కమిటి ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా సంరక్షణ ప్రభార కంజర్ల ప్రకాశ్ పాల్గొని కార్యకర్తలు పేర్లు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. అంజన్‌కుమార్‌గౌడ్, మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బి.రవికాంత్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిలర్ మెంబర్ సి.బీరప్ప, మాజీ కో అప్షన్ మెంబర్ జై.సిద్దప్ప, మాజీ కౌన్సిలర్ వందననగేష్, మాజీ కో అప్షన్ మెంబర్ జె.లక్ష్మీ, మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత అప్పల, సి. సంగీత, ఈ.సుజాత, ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు బి. శివకుమార్, ఈ. నర్సింగ్‌రావు, పి. సత్యనారాయణ, బి. శంకర్, ఎం.గణేష్, ఈ.జ్ఞానేశ్వర్, జి. వినోద్‌రేఖ, ఆనంద్‌రావు, శంకర్‌సింగ్, మధు, బాలకృష్ణ, ఏ. రాములు, బీమ్‌రెడ్డి, బి. శికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులంతా సంఘటితంగా ఉండాలి

## –జిల్లా సహాయ కార్యదర్శి సత్యనారాయణరెడ్డి

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 12)ః రైతులంతా సంఘటితంగా ఉండాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా సహాయ కార్యదర్శి సత్యనారాయణరెడ్డి తెలిపారు. సోమవారం చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. కరెంట్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు రైతులు తెల్పగా సంబంధిత అధికారులతో మాట్లాడి నాణ్యమైన విద్యుత్‌సరఫరా చేసేలా చొరవ తీసుకుంటామని తెలిపారు. ప్రతి గ్రామంలో రైతులు కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పంటలు నిల్వ చేసుకోవడానికి ప్రభుత్వాలు శీత గిడ్డంగులు నిర్మించాలని కోరారు. కూరగాలు సాగు చేసే రైతులకు రాయితీపై విత్తనాలివ్వాలన్నారు. కిసాన్ సంఘ్ నాయకులు వీరేశం, పెంటారెడ్డి, వెంకట్‌రెడ్డి, విశ్వనాథం, దశరథ్‌రెడ్డి, రాంరెడ్డి, మల్లారెడ్డి, నర్సింలు, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య సేవల్లో మెరుగుదల కావాలి

## ⇨ ఖాళీ పోస్టులు భర్తీ చేయండి ⇨ ప్రైవేట్ దోపిడీకి అడ్డుకట్ట వేయండి : సీపీఎం డిమాండ్



ప్రజావాణిలో వినతిపత్రం సమర్పిస్తున్న సీపీఎం నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే,12):** జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలను బలోపేతం చేయాలని, ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీపై నియంత్రణ ఉండాలంటూ సీపీఎం జిల్లా కమిటీ సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది. కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో పార్టీ నాయకులు ఈ వినతి అందజేశారు.

**సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ త్వరగా పూర్తి చేయాలి**

ఆల్వాల్‌లో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని వారు కోరారు. అలాగే మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని వెంటనే పూర్తి చేయాలని, జమ్మిగడ్డ పీహెచ్సీలో షెడ్ ఏర్పాటు చేయాలని సూచించారు.వంద పడకల ఆసుపత్రులుగా అభివృద్ధి చేయండి మేడ్చల్, షామీర్పేట్, ఘట్కేసర్ ప్రభుత్వ ఆసుపత్రులను వంద పడకల సామర్థ్యంతో అభివృద్ధి చేయాలని, అందులో అవసరమైన వైద్య సిబ్బంది పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

**ఆరోగ్యశ్రీ బకాయిల విడుదల చేయాలి**

ఆరోగ్యశ్రీ పథకంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

**ప్రైవేట్ ఆసుపత్రులపై కంట్రోల్ తీసుకురావాలి**

ప్రైవేట్ ఆసుపత్రుల ఫీజులపై నియంత్రణ ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించే ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పి. సత్యం, కమిటీ సభ్యులు అశోక్, వినోద్, రాజశేఖర్, నరేష్, శంకర్, సంతోష్, నాయకులు మంగ, పూజ, నర్సింగ్ రావు, కొమురయ్య, ధర్మారెడ్డి, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

## ⇨ పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి



రుద్రహోమం నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 12 )** ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి అన్నారు. పౌర్ణమి నీ పురస్కరించుకొని సోమవారం కుల్కచర్ల మండలం పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ శివారులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏకశిలా పర్వతంపై కోలువై ఉన్న శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయంలో రుద్ర హోమం నిర్వహించారు. సాయంత్రం హిందూ సంఘాల ఆధ్వర్యంలో నాలుగు కిలోమీటర్ల మేర కొండ చుట్టూ గిరి ప్రదక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎంతో పురాతన చరిత్ర కలిగిన శ్రీరామచంద్రుడు స్వయంగా ప్రతిష్టించిన రామలింగేశ్వర స్వామి కొలువైన ఉన్న పాంబండకి ప్రదక్షిణ చేస్తే మంచిదన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాండు శర్మ, హిందూ ఉత్సవా కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వృద్ధుడి అంత్యక్రియలకు ఎస్ కే ఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం...



**మర్పల్లి, మేజర్ న్యూస్ (మే 12):** మర్పల్లి మండలంలోని పిల్లిగుండ్ల గ్రామానికి చెందిన దూదేకుల బాషు మియా (72) ఆదివారం రాత్రి మృతి చెందాడు. అట్టి విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి సోమవారం బాషు మియా అంత్యక్రియల నిమిత్తం 5 వేల రూపాయలు పంపారు. మాజీ ఎంపీటీసీ సంజీవ్ రెడ్డి గ్రామస్తులతో కలిసి మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ కే ఆర్ పంపిన నగదును అందజేశారు.ఈ కార్యక్రమం లో గొల్ల మల్లయ్య, అజం, కుమ్మరి సత్యయ్య, రాములు, బుమయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పనులకు గ్రామపంచాయతీ ట్యాంకర్

## ⇨ పట్టించుకోని అధికారులు..... కొరవడుతున్న పర్యవేక్షణా లోపం....




**దోమ, మేజర్ న్యూస్ ( మే 12):** గ్రామాల్లో పరిపాలన వ్యవస్థ పూర్తిగా గాడి తప్పుతోంది. ప్రభుత్వ నిబంధనలను బేఖాతారు చేస్తూ విధుల నిర్వహణ కొనసాగుతోంది. దానికి తోడు పంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైనప్పటి నుండి అధికారుల తీరు ఇష్టారాజ్యంగా మారిపోయింది అంటూ పలువురు ఆరోపిస్తున్నారు.విధి నిర్వహణలో భాగంగా పంచాయతీ కార్యదర్శులు పంచాయతీల పరిధిలో మధ్యాహ్నం వరకు మాత్రమే ఉంటూ తర్వాత తమ సొంత పనులకు సమయం కేటాయిస్తున్నారని ఆరోపణలు సైతం జోరుగా వినిపిస్తున్నాయి. పరిగి నియోజకవర్గం దోమ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి పెద్ద తండాలో పంచాయతీకి సంబంధించిన వాటర్ ట్యాంకర్ ప్రైవేటు పనుల కోసం వినియోగిస్తున్నారు. పెద్ద తండాలో చేపడుతున్న ఓ ఇంటి నిర్మాణంలో భాగంగా ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. అయితే ఇట్టి విషయంలో పంచాయతీ కార్యదర్శి ని వివరణ కోరగా పంచాయతీ ట్యాంకర్ ను బయటి పనులకు మేము వినియోగించడం లేదంటూ మాకు తెలియకుండానే ట్యాంకర్ తీసుకుపోయారంటూ సమాధానం ఇచ్చారు. ఇకపై ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకుంటామని తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

## ⇨ అన్ని పాఠశాలలపై సర్వే చేసి తగిన చర్యలు తీసుకోవాలి: ఆమ్ ఆద్మీ పార్టీ సెంట్రల్ కమిటీ

## ⇨ మేడ్చల్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే,12):** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆమ్ ఆద్మీ పార్టీ సెంట్రల్ జోన్ కమిటీ జిల్లా కలెక్టర్ గౌతంకు వినతిపత్రం సమర్పించింది. సోమవారం మేడ్చల్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిటీ సభ్యులు అదనపు కలెక్టర్ (ఇంచార్జి) హరిప్రియకు వినతిపత్రాన్ని అందజేశారు.పాఠశాలలు ప్రారంభానికి ముందే, జిల్లాలోని అన్ని పాఠశాలల్లో సర్వే నిర్వహించి విద్యార్థులకు అవసరమైన వసతులను గుర్తించి అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రతి పాఠశాలలో మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం, రాత్రి వాచ్‌మెన్‌లు, ఆయమ్మలు, జూనియర్ అసిస్టెంట్, అటెండర్లు నియమించాల్సిన అవసరం ఉందన్నారు. తరగతి గదులు, ఆటస్థలాలు, మధ్యాహ్న భోజన వంట కోసం గ్యాస్ సిలిండర్లను అందించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా, పాఠశాలల పరిసరాల్లోని ఆక్రమణలను తొలగించి, భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వినతిపత్రం అందజేసిన వారిలో బి.సుధా రాణి, జావేద్ షరీఫ్, అజీమ్ బేగ్, ఎం.డి. షహబాగ్, యూనస్, ఎస్.ఎన్.రెడ్డి, బి.రమ్య గౌడ్, షీల, శ్రీలతలు ఉన్నారు.



# రైతులు నేల యొక్క ఆరోగ్యాన్ని కాపాడాలి : వ్యవసాయ శాస్త్రవేత్త పవన్ చంద్రారెడ్డి



శంషాబాద్, మేజర్ న్యూస్ (మే12) : రాబోయే ఖరీఫ్ సీజన్ కోసం రాష్ట్రా రైతాంగాన్ని సన్నద్ధం చేయడంలో భాగాంగా ప్రొఫెసర్ జయ-శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం మరియు తెలంగాణ వ్యవసాయ శాఖ సంయుక్తంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం ద్వారా అవగాహన సదస్సులను ఈ నెల 5వ తేది నుండి జూన్ 13 వ తేటి వరకు నిర్వహిస్తున్నారు. దీంట్లో భాగంగా సోమవారం నాడు పెద్ద గొల్కొంద గ్రామ పంచాయతిలో నిర్వహించిన కార్యక్రమంలో నేల ఆరోగ్య యాజమాన్య సంస్థ, రాజేంద్రనగర్ ప్రధాన శాస్త్ర వేత్త డా:కే. పవన్ చంద్రారెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... రైతులు ముఖ్యంగా వాతావరణ ఆధారిత సలహాలు, సూచనలు, భూసార పరీక్ష, సాగు నీటి పరీక్షలు వాటి ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం, వేసవి దుక్కులు, సేంద్రీయ ఎరువులు, పంట మార్పిడి, అంతర వంటల సాగు, యాంత్రీకరణ, నాణ్యమైన విత్తనం ఎంపిక, కలుపు, నీరు, పోషకాలు, చీద పీడలు, తెగుళ్ళ యాజ మాన్యం తదితర అంశాల పై రైతులు సరైన జీవగాపున పెంచుకొని, సాగు ఖర్చులు తగ్గించు కొని నికర ఆదాయం పెంచు కోవాలిని తీలియ చేనారు. దీంతో పాటు యూరియా వాడకాన్ని తగ్గించాలని నేల ఆరోగ్యాన్ని కాపాడానికి తగు చర్యలు తీసుకోవాలని, తదితర అంశాల గురించి వివరించారు. అనంతరం మాట్లాడిన రిసెర్చ్ అసోసియేట్ డా. జి. వినయ్ మాట్లాడుతూ... రైతులు సమ్మ వ్యవసాయ విధానాన్ని ఆవలంబిస్తూ ఎరువుల వాడకాన్ని తగ్గిస్తూ, నేల ఆరోగ్యాన్ని కాపాడుతు నికర ఆదాయాన్ని పెంపొందించు కోవాలిని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాట్లాడిన పశువైద్య అధికారి డా. జి. శేఖర్ మాట్లాడుతూ... ఏరువుల ఆరోగ్యానికి సంబంధించి తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల గురించి ఎవరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ అనేగొని శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్. కామోనిబాయి లక్ష్మయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, అభ్యదయ రైతులు భాస్కర్ గౌడ్, భోజి రెడ్డి, పాండు రంగా రెడ్డి, నరసింహ రెడ్డి, ఏఈఓ జి. రాఘ వేంద్ర, వ్యవసాయ కళాశాల పరిశోధన విద్యార్థి వర్షిత మరియు గ్రామ రైతలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు పూర్తి పట్ల హర్షం

## "మాజీ మంత్రి నియోజకవర్గం శాసన సభ్యురాలికి ప్రజల హర్షం"



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 12): 26వ డివిజన్లో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పనులను కంప్లీట్ అయినందుకు స్థానిక ఎమ్మెల్యే సబితా రెడ్డికీ పలు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ వివిధ అభివృద్ధి పనుల భాగంగా మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పనులను కంప్లీట్ అయినందుకు, కాలనీ రోడ్ల సమస్యలను సిసి రోడ్ మంజూరైన గడ్డం ఎంక్లేవ్ వన్, టూ, శ్రీ అరవింద్ నగర్ ఫేస్ 1,2 మారుతి నగర్ లో పూర్తయిన సందర్భంగా మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి కీ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి తోపాటు పలువురు కాలనీవాసులు హర్షం చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్, వొట్టికోటి ఆంజనేయులు, కేతావత్ శ్రీరామ్, ఖమ్మం పార్టీ రవి, జూలకంటి లింగారెడ్డి, పీర్. సాహెబ్, జాలా వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# అమర జవాన్లకు నివాళి



హయత్ నగర్, మేజర్ న్యూస్: భారత్ - పాక్ దేశాల మధ్య జరిగిన యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన జవాన్లకు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో నివాళులర్పించారు. సోమవారం రాచకొండ కమిషనర్ ఆదేశాల మేరకు అమర జవాన్లు మురళీ నాయక్, సచిన్ యాదవ్ చిత్రపటాలకు నివాళులు అర్పించారు. అంతకు ముందు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు, డిసిపి ప్రవీణ్ కుమార్, ఏసిపి కాశిరెడ్డి, సీఐ నాగరాజు గౌడ్, ట్రాఫిక్ సిఐ శివరాం హయత్ నగర్ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి, కళ్లెం రవీందర్ రెడ్డి, టిడిపి యూత్ నాయకులు సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా మాజీ అధ్యక్షురాలు సుజాత రెడ్డి, బిజెపి నాయకులు బండారి భాస్కర, డివిజన్ అధ్యక్షుడు రవీందర్, ముదిరాజ్ కాలనీ మధు, ఆయా లక్ష్మీనారాయణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14న దక్షిణామూర్తి మందిర ప్రారంభోత్సవం

చేవెళ్ల, మేజర్న్యూస్ (మే 12) ః కమ్మెట క్రాస్ రోడ్డులో నూతనంగా నిర్మించిన ఆదిగురువు శ్రీదక్షిణామూర్తి మందిరాన్ని బుధవారం ప్రారంభించనున్నట్లు మందిర వ్యవస్థాపకులు పాండురంగము తెలిపారు. శ్రీమదచల గురుపీఠ రాజయోగాశ్రమ సేవా సమాఖ్య సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని తెలిపారు. ఉదయం 5గంటల నుంచి ప్రారంభ పూజా కార్యక్రమాలు అనంతరం వైజ్ఞానిక వేదాంత మహాసభల్లో వక్తలు ప్రసంగిస్తారన్నారు.

# ఘనంగా అనంత పద్మనాభ స్వామి కళ్యాణ మహోత్సవం



కొత్తూర్, మేజర్న్యూస్ (మే 12): కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలోఅనంత పద్మనాభ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా సోమవారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛరణ, మంగళ వాయిద్యాల నడుమ కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. ఈసందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనితారెడ్డి దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించి కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు. కళ్యాణాన్ని తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసీ మామిడి శ్యామ్సుందర్ రెడ్డి , కేశంపేట మాజీ జడ్పిటిసి తాంద్ర విశాలశ్రవణ్ రెడ్డి, పెంజర్ల మాజీ సర్పంచ్ వసుంధరా రెడ్డి, మామిడి సిద్ధార్థ్ రెడ్డి ఆలయ కమిటీ మెంబర్ దామోదర్ రెడ్డి, కుమ్మరి రమేష్, నాయకులు ఎరోళ్ల జగన్, లింగారం సురేష్ గౌడ్ మహిపాల్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి , శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డి గ్రీ, ఇంటిగ్రేటేడ్ పిజి అడ్మీషన్లకు దోస్త్ తప్పనిసరి

ఫరూఖ్నగర్, మేజర్న్యూస్ (మే 12) :ఇంటర్ విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థిని, విద్యార్థులు డిగ్రీ, ఇంటిగ్రేటెడ్ పీజీ అడ్మీషన్ల కోసం తప్పని సరిగా దోస్త్ పోర్టల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని షాద్నగర్ గిరిజన సంక్షేమ శాఖ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీతా పోలె తెలిపారు. దోస్త్ పోర్టల్లో రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ఈ నెల 21 వరకు గడువు ఉందని, ఔత్సాహికులు వెంట నే పోర్టల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ నెల 29న తొలి అడ్మీషన్ల, కళాశాలల కేటాయింపు జాబితా విడుదల అవుతుందని, 30 వతేదీ నుండి జూన్ ఆరు వరకు అడ్మీషన్ల ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ఎంసెట్ ఫలితాలు విడుదలయిన క్రమంలో విద్యార్థులు దోస్త్ నమోదును నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాల కోసం 6305051490, 9885003390, 9703441345 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# వేసవిలో పిల్లలతో జాగ్రత్త : కేశంపేట సిఐ నరహరి



షాద్నగర్, మేజర్న్యూస్ (మే 12): వేసవి సెలవుల నేపథ్యంలో ఇంటిదగ్గర ఉండే పిల్లలపై తల్లి తండ్రులు, చుట్టు పక్కల వారు ఓ కన్నేసి ఉంచాలని కేశంపేట సిఐ నరహరి సూచించారు. ముఖ్యంగా గ్రామాల పరిసర ప్రాంతాల్లో నీటి నిలువలు, చెరువులు ఉన్న ప్రాంతాల్లో ఈత కోసం వెల్లే పిల్లలు ఎక్కువగా కనిపిస్తుంటారని, ఇందులో అధికంగా ఈత రాని పిల్లలే ఉంటారన్నారు. అలాంటి వారు పెద్దవారు లేకుండా ఎట్టి పరిస్థితిలో బావులు, చెరువులు, నీటి గుంతల వద్దకు వెల్లరాదన్నారు. స్విమ్మింగ్ పూల్స్ నిర్వహించే వారు అక్కడికి వచ్చే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలన్నారు. కేశంపేట మండల పరిధిలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని కోరారు.

# ఉత్సవాల నిర్వాహణకు లక్ష విరాళం



ఫరూఖ్నగర్, మేజర్న్యూస్ (మే 12) : గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయ ఉత్సవాల కోసం తనవంతుగా లక్ష పైచిలుకు విరాళాన్ని అందించి ఉదారత చాటుకుని అందరి మన్ననలు పోందాడు ఆ యువ నాయకుడు. ఫరూఖ్నగర్ మండల పరిధిలోని ఎలికట్ట గ్రామంలో ఇటీవలే శివమారుతీ రామాలయాన్ని నిర్మించారు. ఇందులో బాగంగా సోమవారం ఆలయంలో నూతనంగా గణపతి, శ్రీరామచంద్రమూర్తి, అభయాంజనేయ స్వామి, కాశీవిశ్వేశ్వర నందీశ్వర, నవగ్రహ, ధ్వజస్థంభ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాల కోసం తనవంతుగా ఎలికట్ట మాజీ ఎంపిటిసి సభ్యుడు కావలి శ్రీశైలం రు.1,11,111 ( లక్షా పదకొండు వేల నూట పదకొండు) విరాళాన్ని ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ చైర్మెన్ నారం దినేష్ రెడ్డికి అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆద్మాత్మిక భావన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబాభవాని మాత ఆలయ కమిటీ చైర్మెన్ రాజు, డైరక్టర్ ఎంకనోళ్ల శివ, మాజీ సర్పంచ్ బెంది మోహన్ రెడ్డి, ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ డైరక్టర్ యాదగిరి, మాజీ చైర్మెన్ సురేందర్, మాజీ వార్డు సభ్యులు శ్రీపాద రెడ్డి, నాయకులు పెంటారెడ్డి, సుదర్శన్, అంబటి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజుల్లో రూ.95 లక్షల విలువైన 310 మొబైల్ ఫోన్లు స్వాధీనం...

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీకి గురైన సెల్ఫోన్లను సైబరాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డిసిపి క్రైమ్స్ ఎల్.సి.నాయక్ పర్యవేక్షణలో ఐటి సెల్, సామాజిక బృందం సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సిఇఐఆర్) పోర్టల్ను ఉపయోగించి 30 రోజుల్లో రూ.95 లక్షల విలువైన 310 మొబైల్ ఫోన్ లను విజయవంతంగా రికవరీ చేసింది. స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లను సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో డీసీపీ క్రైమ్స్ ఎల్.సి.నాయక్ సోమవారం యజమానులకు అందజేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. నిత్యజీవితంలో మొబైల్ ఫోన్లు కీలకమని, ఎన్నో ముఖ్యమైన సమాచారం, జ్ఞాపకాలను కలిగి ఉంటారన్నారు. పోలీసులు రికవరీలో పట్టుదలతో ఉండాలని సూచించారు. దొంగిలించబడిన మొబైల్లు దుర్వినియోగం కాకుండా నిరోధించడానికి, పోగొట్టుకున్న మొబైల్ల వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్కు లేదా %జజు×=% పోర్టల్ కి నివేదించాలని డీసీపీ సూచించారు. ఈ మేరకు సీసీఎస్ మాదాపూర్లో 80 ఫోన్లు, సీసీఎస్ బాలానగర్లో 65, సీసీఎస్ మేడ్చల్లో 55, సీసీఎస్ రాజేం ద్రనగర్లో 55, సీసీఎస్ శంషాబాద్లో 55 ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.. రికవరీ చేసిన మొబైల్ ఫోన్లు అందుకున్నవారు

# కీసర రైతు భూమిలో అనుమానిత కెమికల్ డ్రమ్ములు

◆ అనుమతుల్లేకుండానే నిల్వ భయాందోళనలో గ్రామస్తులు



**కీసర,మేజర్ న్యూస్ (మే,12):**
కీసర మండల కేంద్రానికి సమీపంలో ఉన్న ఓ వ్యవసాయ క్షేత్రంలో అనుమానాస్పద కెమికల్ డ్రమ్ములు నిల్వ చేసి, అనంతరం మరోచోటికి తరలిస్తున్న ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ విషయం పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. డ్రమ్ముల్లో ఏమి ఉందో తెలియక గ్రామస్తులు భయభ్రాంతులకు లోనవుతున్నారు. కీసర నూకల గూడెం (రెడ్డి గూడెం) వెళ్లే దారిలోని రైతు భూమిలో అనుమతులు లేకుండానే ఈ తరహా డ్రమ్ములు నిల్వ చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "కొంతకాలంగా ఓ వాహనం వచ్చి డ్రమ్ములు దింపుతోంది. కొద్ది రోజుల తర్వాత వాటిని తీసుకెళ్తున్నారు. అధికారులు ప్రశ్నించకపోవడం ఆశ్చర్యంగా ఉంది," అని గ్రామస్థులు తెలిపారు. ఈ ఘటనపై స్పందించిన కీసర సీఐ కస్పరాజు శ్రీనివాస్, "మాకు ఈ సమాచారం ఇప్పుడే అందింది. ఘటన స్థలాన్ని పరిశీలించి, డ్రమ్ముల్లో ఉన్న పదార్థాల గురించి రిపోర్ట్ తీసుకొని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం," అని పేర్కొన్నారు.

**కాలుష్యమా? రసాయన వ్యర్థాలా?**

స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్న అంశం ఇవి పారిశుద్ధ్యానికి హానికరమైన రసాయన వ్యర్థాలా? లేక ఇతర అనుమానిత కెమికల్సా? అనేదే. డ్రమ్ములపై లేబుల్స్ లేకపోవడం, నేరుగా వ్యవసాయ భూమిలో నిల్వ చేయడం మరింత అనుమానాలకు దారితీస్తోంది.

**తక్షణ విచారణకు డిమాండ్**

ప్రాంతంలోని ప్రజలు ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి, పర్యావరణానికి ప్రమాదకరంగా ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కాలుష్య నియంత్రణ బోర్డు, మౌలిక సదుపాయాల శాఖ అధికారులు రంగంలోకి దిగాలని డిమాండ్ చేస్తున్నారు.

# హత్యా కేసులో ఇద్దరు నిందితులకు జీవిత జీవిత ఖైదీ...



◆ జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి

**యాలాల ,మేజర్ న్యూస్:(మే12)**
02.04.2015 సంవత్సరంలో యాలాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యా నేరంలో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదీ ఒక్కొక్కరికి ?1000/- (ఒక వెయ్యి రూపాయలు) జరిమానా విధించిన గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ %డ% సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి ఈ తీర్పుకు సంభందించిన వివరాలను జిల్లా ఎస్పీ శ్రీ కె.నారాయణ రెడ్డి తెలిపారు. ఈ కేసులో ఫిర్యాదుదారుడు హరిలాల్,2013 బ్యాచ్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్. అతను నవంబర్ 2013లో కోడంగల్ పోలీస్ స్టేషన్,నందు పని చేసే సమయంలో 02.04.2015న కోడంగల్ ఎస్ఐ ఆదేశానుసారం ఎర్రన్ పల్లి గ్రామంలో సస్పెక్ట్ దోమ బుగ్గప్ప (తండ్రి లచ్చప్ప,ఎర్రన్ పల్లి గ్రామం,కోడంగల్ మండలం) అదే గ్రామానికి చెందిన రాములు గౌడ్ కుమారుడైన రవీందర్ గౌడ్‌ను చంపుతానని బెదిరించాడని ఫిర్యాదు రాగ విచారించడానికి హరిలాల్ ఎర్రన్ పల్లి గ్రామానికి తన మోటార్ సైకిల్ నెంబర్ పై వెళ్ళాడు. అక్కడ గ్రామ పంచాయతీ వద్ద రాములు గౌడ్,రాములు గౌడ్ తమ్ముడు లక్ష్మయ్య గౌడ్,పకీరప్ప ఉప సర్పంచ్ నర్సప్పతో పాటు మరికొంతమంది గుమిగూడి ఉండగా,హరిలాల్ బుగ్గప్ప గురించి అడిగాడు. వారు తిమ్మాయిపల్లి గేటు వద్ద గల దర్గా దగ్గర ఉన్నాడని చెప్పడంతో,హరిలాల్ వెంటనే తన మోటార్ సైకిల్‌పై దర్గాకు వెళ్ళాడు. అక్కడ బుగ్గప్ప కనిపించగానే,అతనిపై రాములు గౌడ్ ఫిర్యాదు చేశాడని చెప్పి,అతన్ని తన మోటార్ సైకిల్‌పై కూర్చోబెట్టుకుని కోడంగల్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళుతుండగా, జుంటుపల్లి గేటు దాటిన తర్వాత మధ్యాహ్నం సుమారు 03:30 గంటల సమయంలో,రాములు గౌడ్, రాములు గౌడ్ తమ్ముడు, పకీరప్ప ఉప సర్పంచ్ నర్సప్పతో పాటు మరో ఇద్దరు రెండు మోటార్ సైకిళ్లపై ఒక స్కూటర్‌పై హఠాత్తుగా వచ్చి హరిలాల్‌ను అడ్డుకున్నారు. హరిలాల్ కొద్దిగా బైక్‌ను ఆపగానే,రాములు గౌడ్ వెనుక కూర్చున్న బుగ్గప్ప చొక్కా కాలర్ పట్టుకుని కిందకు లాగాడు. వెంటనే ఇద్దరూ మోటార్ సైకిల్ నుండి కింద పడిపోయారు. రాములు గౌడ్‌తో పాటు ఉన్న మిగతా ఐదుగురు గుంపుగా చేరి బుగ్గప్పపై దాడి చేస్తుండగా, హరిలాల్ వారిని విడిపించడానికి ప్రయత్నించాడు. అప్పుడు రాములు గౌడ్ తన వెంట తెచ్చుకున్న వేట కొడవలితో బుగ్గప్ప తలపై బలంగా నరికాడు. బుగ్గప్ప రోడ్డుపై పడిపోగానే,రాములు గౌడ్ తమ్ముడు (లక్ష్మయ్య గౌడ్) తన అన్న దగ్గర నుండి వేట కొడవలిని తీసుకుని బుగ్గప్ప తల ఇతర శరీర భాగాలపై నరికాడు. మిగిలిన వారు బుగ్గప్పపై పడి చేతులతో కొడుతూ, కాళ్ళతో ఇష్టం వచ్చినట్లు తన్నారు. ఆ దెబ్బలకు బుగ్గప్ప అక్కడికక్కడే మరణించాడు. అనంతరం వారు తమ మోటార్ సైకిళ్లపై ఎర్రన్ పల్లి గ్రామం వైపు పారిపోయారు. వెంటనే హరిలాల్ ఈ విషయాన్ని తన ఎస్సై ఫోన్ ద్వారా తెలియజేశాడు. వెంటనే యాలాల్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 52/2015, యు/సెక్షన్ 302, 353 ఆర్/డబ్లు 34 ఐపిసి సెక్షన్ల క్రింద అప్పటి యాలాల్ ఎస్ఐ రవి కుమార్ కేసు నమోదు చేయగా,అప్పటి కరణ్‌కోట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. శివ శంకర్ కేసును దర్యాప్తు చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. వాదోపవాదనలు విన్న డిస్ట్రిక్ట్ %డ% సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి ఈ రోజు నిందితులు ఏ1) ఈడిగి రాములు గౌడ్,ఏ2) ఈడిగి లక్ష్మయ్య గౌడ్‌లకు జీవిత ఖైదీ ఒక్కొక్కరికి ?1000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినారు అని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నారాయణ గౌడ్,వి.రవి కుమార్, సుధాకర్ రెడ్డి. దర్యాప్తు అధికారులు అప్పటి యాలాల్ ఎస్సై రవికుమార్, అప్పటి కరణ్‌కోట్ ఇన్స్పెక్టర్ కె. శివ శంకర్,ప్రస్తుత కరణ్‌కోట్ రూరల్ సీఐ నగేష్,యాలాల్ ఎస్ఐ గిరన్న, సి డి ఓలు జి. శ్రీశైలం,ఎం. శ్రీనివాస్ బ్రీఫింగ్ అధికారులు బి. వీరన్నను జిల్లా ఎస్పీ అభినందించారు.

## తిక్క సందీప్ కుటుంబానికి అబ్బసాని యాదగిరి యాదవ్ రూ.50 వేల ఆర్థిక సాయం



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మే, 12):**
కర్రెగుట్టలో మావోయిస్టులు అమర్చిన మందు పాతర పేలి వీరమరణం పొందిన సిఆర్పిఎఫ్ జవాన్ తిక్క సందీప్ కుటుంబ సభ్యులను మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ సోమవారం అంబేద్కర్ నగర్ లోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి, జన చైతన్య సేవా సమితి ద్వారా రూపాయలు రూ. 50 వేలు ఆర్థిక సాయంగా అందించారు.

## పామెన టూ చేవెళ్ల లింక్ రోడ్డు పనులు ప్రారంభం.....

**చేవెళ్ల, మేజర్ న్యూస్ (మే 12):**



చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని పామెన గ్రామంలో సోమవారం పామెన నుంచి చేవెళ్ల కు వెళ్ళే లింక్ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ రోడ్డు పనులు పూర్తి అయిన తర్వాత గ్రామస్తులు పామెన నుంచి చేవెళ్ల కు వెళ్ళేందుకు సులువుగా ఉంటుందని, దూర భారం కూడా తగ్గుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ రోడ్డు పనులు చేపట్టాలని అధికారులకు,నాయకులకు తెలిపి రోడ్డు పనులు అయ్యేందుకు కృషి చేసిన పామెన మాజీ సర్పంచ్ దవాల్ గారి గోపాల్ రెడ్డిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పామేన గ్రామ మాజీ సర్పంచ్ దవల్ గారి గోపాల్ రెడ్డి, పూడూరి సత్తయ్య,గ్రామస్తులు దావాల్ గారి నరేందర్ రెడ్డి,దావాల్ గారి శ్రీనివాస్ రెడ్డి, విజయ్, దావల్ గారి మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ దస్తావేజులు సృష్టించి ప్లాటు కబ్జాకు యత్నం

◆ అడ్డుకున్న భరత్ పురి కాలనీ వాసులు



నిరసన వ్యక్తం చేస్తున్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ భరత్ పురి కాలనీ వాసులు

**మేడిపల్లి ,మేజర్ న్యూస్( మే 12):**
పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిదిలోని భరత్ పురి కాలనీలోని స్థలాన్ని కొందరూ వ్యక్తులు కబ్జా చేసేందుకు యత్నిస్తున్న వారిని సోమవారం భరత్ పురి కాలనీ వాసులు అడ్డుకున్నారు. కాలనీ వాసులు తెలిపిన వివరాల ప్రకారం మేడిపల్లి భరత్ పురి కాలనీలోని సర్వేనెంబర్-42లో గల ప్లాట్ నెంబర్-21 లో 375 గజాల స్థలం సిస్టం సుభద్రమ్మ పేరున ఉన్నది. ఆమే 15 సంవత్సరాల క్రితం భరత్ పురి కాలనీవాసుల అవసరాల కోసం కెటాయించడం జరిగిందని దానిలో కాలనీవాసులు వినాయక మండపం నిర్మించి ప్రతి సంవత్సరం వినాయక చవితి వేడుకలను జరుపుకుంటున్నట్లు తెలిపారు. అదే సర్వేనెంబర్ పేరులో 2018వ సంవత్సరంలో కొందరు వ్యక్తులు నకిలీ దస్తావేజులను సృష్టించి మరలా అతని నుండి మరోవ్యక్తి 2022లో మార్చడం జరిగింది. కొంతమంది వ్యక్తులు పోలీసులకు తప్పుడు సమాచారం ఇచ్చి పోలీసుల అండ దండలతో, కొంతమంది అనుచరులతో మండపం వద్దకు వచ్చి ఈస్థలం తమదే అంటూ.. కొన్ని డ్యాక్యుమెంట్లను సృష్టించి బెదిరించి కాలనీ వానులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఇట్టి స్థలంపై కోర్టులో కేసువుందని పోలీసులకు విన్నవించినా కాలనీ వాసులపై కేసులు పెడుతూ.. కబ్జాదారులు భయాందోళనలకు గురి చేస్తున్నారని కాలనీవాసులు వాపోయారు.

## అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి...

◆ పరామర్శించి,సంతాపం ప్రకటించిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

**పూడుర్, మేజర్ న్యూస్ (మే 12):**
అనారోగ్యంతో మృతి చెందిన మాజీ సర్పంచ్ పెంటమ్మ మృతి పట్ల పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి సంతాపం తెలిపారు. మండల పరిధిలోని నిజాంపేట్ మేడిపల్లి గ్రామంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. రెండు పర్యాయాలు సర్పంచ్ గా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. ఆమె మరణం తీరని లోటు అని,చేసిన అభివృద్ధి పనులు చిరాస్మరణీయంగా ఉంటాయని కొనియాడారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు పరామర్శించి సంతాపం తెలిపారు.

### ధాన్యం ఆరబోతకు

# రహదారులే గతి

- కల్లాలు లేక ధాన్యం ఆరబోతకు కష్టాలు
- ప్రత్యామ్నాయం లేక రోడ్లపైనే ధాన్యం
- గతంలో కల్లాల నిర్మాణాలకు ముందుకురాని రైతులు
- ప్రాణాలు పోయే ప్రమాదం
- ప్రతీ సీజన్లోనూ ఇదే తంతు



కొనుగోలు పూర్తయ్యే వరకు ధాన్యం రోడ్లపైనే ఉంటుంది. ఆరుగాలం కష్టం రోడ్లపైకి వచ్చింది. పండించిన ధాన్యాన్ని అమ్మే ముందు తేమ లేకుండా చేసేందుకు ధాన్యాన్ని ఆరబెట్టాలి. ఇందుకోసం వారి వారి వ్యవసాయ భూములలో వరి కల్లాలను ఏర్పాటు చేసుకోవాలి కానీ రైతులు అందుకు సుముఖంగా లేరు. ఒకప్పుడు రైతులు తమ వరి పొలాల్లోనే వరి కల్లాలని ఏర్పాటు చేసి ఆ వరి కల్లాలలో వరి ధాన్యం ఆరబోసేవారు. కానీ గతంతో పోలిస్తే ప్రస్తుతం పుష్కలమైన సాగునీరు, నిరంతరాయ ఉచిత విద్యుత్ సరఫరా, సకాలంలో విత్తనాలు, ఎరువులు, గిట్టుబాటు ధర కల్పించడంతో గత పదేళ్లలో సాగు నాలుగింతలు పెరిగింది. సాగుపై రైతాంగానికి ఆసక్తి పెరిగింది. వ్యవసాయ భూములకు రెక్కలొచ్చాయి. దీంతో ఎటు చూసినా రెండు సీజన్లలో మేడ్చల్ మండలం సస్యశ్యామలంగా కనిపిస్తోంది. అయితే పంటల సాగు పెరిగిన కొద్ది అందుకు అనుగుణంగా ప్రత్యామ్నాయ మార్గాలను రైతాంగం ఎంచుకోలేకపోయింది.



**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 12) :** ధాన్యం కొనుగోలు పూర్తయ్యే వరకు ధాన్యం రోడ్లపైనే ఉంటుంది. ఆరుగాలం కష్టం రోడ్లపైకి వచ్చింది. పండించిన ధాన్యాన్ని అమ్మే ముందు తేమ లేకుండా చేసేందుకు ధాన్యాన్ని ఆరబెట్టాలి. ఇందుకోసం క్షేత్రాల్లో కల్లాలను ఏర్పాటు చేసుకోవాల్సి అవసరం ఉంది. కానీ రైతులు అందుకు సుముఖంగా లేరు. గతంతో పోలిస్తే పదేళ్లలో సాగు నాలుగింతలు పెరిగింది. మేడ్చల్ మండలంలో పుష్కలమైన సాగునీరు, నిరంతరాయ ఉచిత విద్యుత్ సరఫరా, సకాలంలో విత్తనాలు, ఎరువులు, గిట్టుబాటు ధర కల్పించడంతో సాగుపై రైతాంగానికి ఆసక్తి పెరిగింది.

**కల్లాలపై రైతుల అనాసక్తి :**

పంటలు పండించడం ఒక ఎత్తు అయితే అమ్మకాలు చేయడం రైతులకు మరో ఎత్తు. పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నప్పటికీ, సరైన సమయానికి కొనుగోళ్ళు జరగడం లేదు. దీంతోపాటు ధాన్యం అరబోత మరో పెద్ద సమస్యగా మారింది. ధాన్యం దిగుబడి భారీగా రావడంతో ఎటు చూసినా రోడ్లపై ఆరబోసిన ధాన్యం రాశులే కనిపిస్తున్నాయి. రోడ్లన్నీ ధాన్యం రాశులతో ప్రమాదకరంగా మారాయి. అయితే రైతుల అవస్థలను దృష్టిలో పెట్టుకొని అప్పట్లో కేసిఆర్ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వ్యవసాయ క్షేత్రాల్లో కల్లాలను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించింది. రాయితీనిందకూడా ప్రభుత్వం రైతుల ఖాతాల్లో వేసింది. అయితే అప్పట్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల పథకం మధ్యలోనే ఆగిపోయింది. రైతులు కూడా క్షేత్రాలలో కల్లాలను నిర్మించుకోవడానికి ఆసక్తి చూపలేకపోయారు. మళ్ళీ ఈ పథకాన్ని పునరుద్ధరణ చేసే అవకాశాలు లేవు. కల్లాల నిర్మాణంతో సాగుభూమి కోల్పోతామని భావించిన రైతులు ముందుకు రాలేకపోయారు. దీంతో నేటికీ ధాన్యం ఆరబోతకు రోడ్లే గత్యంతరం అవుతున్నాయి.



**ప్రాణాలు తీస్తున్న ధాన్యం ఆరబోత :**

ప్రాణాలను నిలిపే ఆహారమే ప్రాణాలను తీసే పరిస్థితి. ధాన్యం ఆరబోయడానికి రైతులకు మరోమార్గం లేక రోడ్లను ఎంచుకున్నారు. ఒక్కసారే ధాన్యం క్వింటాళ్ళుగా రావడంతో అందరు ఒకేసారి రహదారిపై ఆరబోస్తున్నారు. గ్రామాలకు వెళ్లే రోడ్లు కూడా ఆరబోతకు వాడుతారు. దాదాపు నెల రోజులకు పైగా ధాన్యం రోడ్లపై వుంటుంది. కుప్పలుగా, సంచుల్లో నింపి, ఆరబోసి ఎటు చూసినా రోడ్లపై ధాన్యం కనిపిస్తుంది. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎక్కడో ఒకచోట ప్రమాదాలు సంభవిస్తూనే వుంటాయి. ప్రమాదాల దృష్ట్యా పోలీసులు హెచ్చరికలు చేసినా ధాన్యం రోడ్లపైనే వుంది.

## అమర జవాన్లకు నివాళులర్పిస్తు జర్నలిస్ట్ ల ర్యాలీ ....

- టి డబ్ల్యు జే ఎఫ్ ఆధ్వర్యం లో జర్నలిస్టుల సంఘీభావం
- ఉగ్రవాదాన్ని తీవ్రవాదాన్ని సమూలంగా తుదముట్టించాలి
- రంగారెడ్డి జిల్లా టిడబ్లుజేఫ్ నాయకుల డిమాండ్



**శంషాబాద్, మేజర్ న్యూస్ (మే 12) :** ఇటీవల పహాల్గం ఉగ్రవాద దాడిలో బారతీయ పర్యాటకులను ఉగ్రవాద ముష్కరులు ముప్పేట దాడులు చేసి 26 మంది పర్యాటకులను నిర్దాక్షిణ్యంగా పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదపు దాష్టిక చర్యను ఖండిస్తూ... రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో టియుడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో అమర జవాన్లకు నివాళు లర్పిస్తూ ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారత్ మాతాకీ జై అంటూ, ఉగ్రవాదం టెర్రరిజం నశించాలని, నినాదాలు చేస్తూ అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ కు విగ్రహానికి జర్నలిస్టులు పూలమాలలు వేసిన వాళ్ల అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీయూడబ్ల్యూజే ఎఫ్ రంగారెడ్డి జిల్లా నాయకులు శేరిభాయ్ గణేష్ మాట్లాడుతూ... అమరులైన వీర జవానులకు అశ్రుని వాలులు అర్పిస్తూ శాంతి నినాదంతో లౌకిక ప్రమేయమను లౌకిక ప్రమేయం లేనటువంటి రాజ్యాంగం భిన్నత్వంలో ఏకత్వం సిద్ధాంతాన్ని నమ్మి భారతదేశ ఔనత్యాన్ని దెబ్బతీయడానికి ఉగ్రముకలు చేసిన దాస్తికమైన చర్యలను జేఏసీ తరమున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు నేడు ఈ చర్యల వల్ల భారతదేశ సమాజం పూర్తిగా ఏకదాటిపైకి రావడం వర్షించదగ్గ పరిణామమని దేశ సౌభ్రతత్వాన్ని ఎవరైనా దెబ్బతీయడానికి ప్రయత్నిస్తే ప్రజలంతా ఏకమై తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరిస్తూ వీరుల పోరాటాలకు మద్దతుగా టీ డబ్ల్యు జె ఎఫ్ ఫెడరేషన్ అండగా ఉంటుందని తెలిపారు. అవసరమైతే వీర జవాన్లకు అండగా పోరాటం సిద్ధంగా ఉంటామని తెలిపారు వీర జవాన్లకు అండగా ఉంటూ అమర జవానుడు మురళి నాయక్ కు ఘనంగా నివాళులర్పించారు. ఉగ్రవాదాన్ని తీవాదాన్ని భారత ప్రభుత్వం పూర్తిగా తుదిముట్టించాలని టిడబ్లుజేఎఫ్ తరఫున డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడబ్లుజేఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, కార్యదర్శి సైదులు, జాతీయ కార్యవర్గ సభ్యుడు బి. దేవేందర్, సూర్య దినపత్రిక రంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్, ఫేడరేషన్ నాయకులు ఎ. గోపాల్, సుదర్శన్, పి. నర్సింహ, రాజు, శ్రీనివాస్, యాదయ్య, యాదగిరి సార్, మాధవచారి, ప్రవీణ్, ప్రభాకర్, సుధీర్, జ్ఞానేశ్వర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు....

**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (మే 12):**

- వానాకాలం వంటల సాగుపై నేడు రైతులకు అవగాహన
- ఏవో కొమరయ్య

తాండూరు మండల పరిధిలోని బెల్కటూర్ రైతు వేదికలో నేడు శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు వానకాల వంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఏవో కొమరయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం బెల్కటూర్ రైతు వేదిక లో ఉదయం 8 గంటలకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ఈటల పై జగ్గారెడ్డి వ్యాఖ్యలు సరికాదు......

- బీజేపీ రాష్ట్ర నాయకులు సిలివేరు శంకర్

**మేడిపల్లి, మేజర్ న్యూస్ (మే 12):** మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పై కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగ్గా రెడ్డి అసభ్యకరమైన వ్యాఖ్యలు సరికాదని బీజేపీ రాష్ట్ర నాయకులు సిలివేరు శంకర్ అన్నారు. అనంతరం అయన మాట్లాడుతూ అనుక్షణం పేదల సంక్షేమం కోసం, నిస్సహాయుల భరోసా కోసం వారి పక్షాన నిలిచి పోరాటం చేస్తున్న ప్రజానాయకుడు ఈటెల రాజేందర్ అటు ప్రభుత్వాన్ని ఇటు యంత్రంగాన్ని ప్రశ్నిస్తున్న విధానాన్ని జీర్ణించుకోలేకనే తీవ్ర స్థాయిలో వారిని దూషించడం సరైన పద్ధతి కాదని అన్నారు. రాజకీయాలలో వ్యక్తిగత దూషణలు తగ్గించుకొని ప్రజా సమస్యల సాధనపై, ప్రజల సంక్షేమం పై దృష్టిపెడితే బాగుంటుందని సూచించారు. అహంకారధోరణితో వ్యవహరిస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్పేరోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.



## రాజీవ్ యువ వికాసం ధరకాస్తుల పరిశీలన

# వేగవంతం చేయాలి

- ◆డీఆర్డీవో సాంబ శివరావు
- ◆దరఖాస్తుల పరిశీలన, అర్హుల ఎంపికపై అధికారులకు సూచనలు




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మే, 12):** రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసిన యువతకు సాధ్యమైనంత త్వరలో ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలని కమిటీ కన్వీనర్, డీఆర్డీఓ సాంబశివరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీసీ హాలులో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%-% "ఆన్‌లైన్‌లో ఎక్సెల్ ఫార్మాట్ ద్వారా ప్రతి రోజు దరఖాస్తుల వెరిఫికేషన్, పెండింగ్ వివరాలను అప్డేట్ చేయాలి. రూ.50 వేల నుండి రూ.లక్ష వరకు ఉన్న దరఖాస్తుల విషయానికొస్తే, వీటికి సిబిల్ వెరిఫికేషన్ అవసరం లేదు. అందువల్ల వాటిని ప్రాథమికంగా పరిశీలించి, బ్యాంకుల ద్వారా అర్హుల ఎంపిక చేసి కార్పొరేషన్ లాగిన్‌లకు జాబితాలు పంపాలి" అని వివరించారు.

**ఎంపిక ప్రక్రియపై మానిటరింగ్ తప్పనిసరి**

పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలంటే ఎంపిక ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులు నిఖార్సైన మానిటరింగ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. అర్హులైన దరఖాస్తుదారులను ఆర్థికంగా ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని, అధికారులు కూడా అదే తపనతో పని చేయాలన్నారు. ఈ సమీక్షలో ఎల్డీఎం వెంకటేశ్వరరావు, ఎస్సీ అభివృద్ధి శాఖాధికారి వినోద్‌కుమార్, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి బాబు మోసిస్, వ్యవసాయాధికారిణి చంద్రకళ, బీసీ వెల్ఫేర్ అధికారి ఝాన్సీ రాణి, ఉపాధి శాఖాధికారి రాధిక, మత్స్య శాఖాధికారి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

## 25 సంవత్సరాల తర్వాత కలిసిన స్నేహితులు



**మోమిన్ పెట్ ,మేజర్ న్యూస్ (మే12):** ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని విద్యార్థులు ఉపాధ్యాయులు తెలిపారు. 1999...2000 బ్యాచ్ విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి కావడంతో సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని గురువులతో కలిసి వైభవంగా నిర్వహించారు పదవ తరగతి బ్యాచ్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం మండల పరిధిలోని ఏజేఆర్ ఫంక్షన్ హాల్ లో జిల్లా బాలుర ఉన్నత పాఠశాల మోమిన్ పే ట్ పాఠశాల విద్యార్థు లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి జీవితంలో చిన్నతనములో ఉన్న తీపి జ్ఞాపకాలను ఇప్పటికి గుర్తుండిపోతాయని అన్నారు. విద్యార్థులుచదువు చెప్పిన ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ వాళ్లందరూ వచ్చి ఒకరికొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు. విద్యార్థులు,ఉపాధ్యాయులు చిన్నప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ వారి వారి ఉపన్యాసాలను అందరితో పంచుకున్నారు. విద్యార్థులు కలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు ,పూర్వ విద్యార్థులు ,తదితరులు, పాల్గొన్నారు.

# పంట మార్పిడితోనే భూసారం పెరుగుతుంది

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(మే 12) :**

**రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు ఎస్.రాములు నాయక్**

ఒకే పంట వేయడంతో భూసారం తగ్గి రైతు నష్టపోవల్సిన పరిస్థితి ఏర్పడుతుంది, కావున పంట మార్పిడితోసారం పెరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు ఎస్.రాములు నాయక్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి పోచారంలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేతలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ పద్ధతులలో పంట సాగు చేయాలని సూచించారు. ఎక్కువ సార్లు వరి పంట వేయడంతో భూమిసారం కోల్పోతుందని దీనితో దిగుబడి తగ్గుతుందని గుర్తు చేశారు. పంట మార్పిడి చేయడంతో భూమి సారం పెరగడంతో దిగుబడి పెరిగి లాబాలు పొందవచ్చునని తెలిపారు. అంతకుముందు జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు డాక్టర్ సి.నరేందర్ రెడ్డి, డాక్టర్ జే.సురేష్ లు రైతులు పాటించు పలు రకాల వ్యవసాయ పద్ధతులను వివరించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి ఎండి.బాషిత్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి అంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఘటకేసర్ రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మన్ బద్దం అనంతరెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, అభ్యుదయ రైతులు ఎన్.రాములు, ఏ.ప్రభాకర్ రెడ్డి, యాదగిరి, బాల్ రెడ్డి, సువర్మన్, అధికారులు ఎడిఎ వెంకట్ రామ్ రెడ్డి, ఏఈఓ జగదీష్, మంజుల మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి...

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 12):**

- ◆జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశం
- ◆ప్రజావాణికి 68 ఫిర్యాదులు



జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, ఆర్డిఓ వాసు చంద్ర లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రజల సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా అధికారులు సమాచారం ఇవ్వకుండా ప్రజావాణి గైర్హాజర్ కాకూడదని కలెక్టర్ అధికారుల సూచించారు. ప్రజావాణిలో (68 ) అర్జీలు రాగా ఎక్కువ శాతం భూ సమస్యలు, పెన్షన్లు, హౌసింగ్, వ్యవసాయ రంగానికి సంబంధించిన దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం



**ఘట్కేసర్ మేజర్ న్యూస్ మే**

వెంకటాపూర్లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం వెంకటేశ్వర స్వామి కల్యాణం కనుల పండువగా జరిగింది. ఉదయం సుప్రభాతసేవ, బలిహారణ కార్యక్రమం జరిపించారు. ఆలయ ఆవరణలోని కల్యాణ మండపంపై స్వామివారి, అమ్మ వార్ల ఉత్సవవిగ్రహాలను ప్రతిష్టించారు. ఆలయ కమిటీ చైర్మన్ చింతపంటి సత్తయ్య యాదవ్ స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండ ఉండటానికి మండపం చుట్టు చలువాపందిళ్లు ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్య లో భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణం తిలకించారు. ఆలయ అర్చకుడు వినయశర్మ స్వామివారం కల్యాణం జరిపించారు. మాంగళ్యంను భక్తులకు చూపించి అమ్మవారికి మాంగళ్యధారణ జరిపించారు. భక్తులకు అమ్మవారికి, స్వామివారికి ఒడిబియ్యం, పూలు, పండ్లు, వస్త్రాలు సమర్పించారు. భక్తులకు నీరుడి లక్ష్మి నరసింహ ముదిరాజ్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ సుదర్శన్రెడ్డి, బీ–బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్. ఆలయ ధర్మకర్తలు మేడోగని ఆంజనేయులు, ఉదారివెంకటేష్ కంతి లావణ్య, బండారి సుధాకర్, మాజీ సర్పంచ్లు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధుడు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ ప్రయాణించాలి : ఎమ్మెల్యే వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ :బుద్ధుడు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ ప్రయాణించాలని, బాహ్య శత్రువుల కంటే, మన అంతర్గత అహంకారాన్ని జయించడం గొప్ప విజయమని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ అన్నారు. సోమవారం 130 సుభాష్ నగర్ డివిజన్ సాయిబాబా నగర్ లోని "నక్షిణ్ బుద్ధ విహార్" దేవాలయంలో నిర్వహించిన బుద్ధ జయంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోపంతో కాకుండా శాంతి, సహనంతో ప్రపంచాన్ని జయించవచ్చని, బాహ్య శత్రువుల కంటే, మన అంతర్గత అహంకారాన్ని జయించడం గొప్ప విజయమని మానవాళికి దిశానిర్దేశం చేసిన గొప్ప మార్గదర్శకులు గౌతమ బుద్ధుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, బుద్ధ దేవాలయం కమిటీ అధ్యక్షులు యశ్వంత్ జోగ్దేల్, ఉపాధ్యక్షులు భీమ్ రావు కాండే, ప్రధాన కార్యదర్శి దిలీప్, జే. గౌతమ్, డబ్ల్యూ. దమ్మానం, కె. బాలాజీ, నాయకులు పెద్ద వెంకట స్వామి, గుబ్బల లక్ష్మీనారాయణ, కావలి రవి, వల్లీ భాయ్, జాంగీర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ మరింత బలోపేతానికి కృషి చేయాలి

### సిహెచ్ దశరథ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి నియోజకవర్గంలో సిపిఐ పార్టీ మరింత బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్. దశరథ్ పిలుపునిచ్చారు. సోమవారం వినాయ క్ నగర్ సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మహాసభలో ఆయన మాట్లాడు తూ... మల్కాజిగిరి ప్రాంతంలో సిపిఐ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త ప్రజా సమస్యలే పరిష్కారంగా ప్రతిన బూని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజ ల జీవన ప్రమాణాలు మెరుగు పరచడం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమై నాయని విమర్శించారు. మహిళా సమైక్య జిల్లా ఉపాధ్యక్షురాలు రొయ్యల గిరిజ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ సుందరి పోటీలు నిర్వహించడం సిగ్గుచేటని విమర్శించారు. మహిళలను అడ్డం పెట్టుకొని వ్యాపారం చేస్తారా అని ప్రశ్నించారు. దేశంలో మహిళల అంగాంగ ప్రదర్శన నిర్వహించడం, ఈ పోటీల ద్వారా ప్రజలకు ప్రభుత్వం ఏ సందేశం ఇస్తుందన్నారు. మహిళలను పూజించే ఈ దేశంలో ఈ చర్య దేశ రాజకీ యాలను పూర్తిగా భ్రష్టు పట్టి పోయాయన దానికి నిదర్శనమన్నారు. యుద్ధ కథనరంగం లో దూసుకుపోతున్న కల్నల్ సోఫియా ఖురే సి, వింగ్ కమాండర్ హామీరా సింగ్ మనకు ఆదర్శమని అన్నారు. ఈ మహాసభలో సిపిఐ నేరేడ్ మెట్ కార్యదర్శిగా జే. వెంకటర మణ, వినాయక్ నగర్ కార్యదర్శిగా ఎండి యూసుఫ్, సహకార దర్శిగా బండారి కలమ్మ, భరత్ నగర్ శాఖ కార్యదర్శిగా ఎస్.కె అజీజ్, నిర్మల్ నగర్ కార్యదర్శిగా డి.రమణీలను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కె.అశోక్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు అబ్దు ల్ ఘని, కొంగ ప్రభాకర్, కే.కవిత టి.వెంకటేష్, బి.పద్మావతి, వి.మధు, కే.రమాదేవి, జె.నిర్మ ల,వి.లక్ష్మి,కే.పవన్ పాల్గొన్నారు

## శ్రీ లలిత త్రిపుర సుందరి హోమం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని భ్రమరాంబిక నగర్ లో సోమవారం శ్రీ లలిత త్రిపుర సుందరి హోమం జరిగింది. గురువు రవి పర్యవేక్షణ లో లక్ష (శత సహస్ర ) లలితా సహస్రనామ స్తోత్ర పారాయణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పూలమాలల తో అలంకరణ చేశారు. అతి త్వరలో రాను న్న వైశాఖ పౌర్ణమి పురస్కరించుకుని శ్రీ విద్యా పంచదశి శ్రీ లలిత త్రిపుర సుందరి హోమంనిర్వహించినట్లు రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్, శ్రీనివాస్,శాస్త్రి, లక్ష్మి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# హెడ్, నెక్ క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండాలి

### - కిమ్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ హెమటాలజిస్ట్ డాక్టర్ క్రిపా బజాజ్

హైదరాబాద్, మేజర్ న్యూస్: హెడ్, నెక్ క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండాలని కిమ్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ %ః% హెమటాలజిస్ట్ డాక్టర్ క్రిపా బజాజ్ తెలిపారు. ఈ క్యాన్సర్ నోరు, గొంతుక, వాయిస్ బాక్సు, నాసికా కుహరం, సైనసులు వంటి ప్రాంతాలను ప్రభావితం చేస్తుందన్నారు. ఈ క్యాన్సర్‌ను సాధారణంగా ప్రారంభంలో గుర్తించబడదన్నారు. ఎందుకంటే, వీటి లక్షణాలు సూక్ష్మంగా ఉంటాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ క్యాన్సర్ అతిపెద్ద సమస్యగా మారుతుందన్నారు. ప్రారంభంలో వైద్య సలహాలు తీసుకుంటే చికిత్స ఫలితాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. ఈ క్యాన్సర్ లక్షణాలను ప్రజలు చాలా చిన్నవిగా భావిస్తున్నారని తెలిపారు. ప్రారంభ దశ లక్షణాలలో ప్రధానంగా గొంతు నొప్పి, గొంతు బొంగురుపోవడం, మింగడం కష్టంగా మారడం, నమలేటప్పుడు నొప్పి, చెవిలో నొప్పి వంటివి ఉంటాయన్నారు. కొందరిలో బరువు తగ్గడం, మెడలో గడ్డ కనిపించడం ఉంటాయన్నారు. గడ్డలు కనిపించడం, మింగడంలో ఇబ్బందులు వంటి లక్షణాలు ఉంటే.. అప్పటికే క్యాన్సర్ వ్యాపించి ఉండే అవకాశం ఉంటుందన్నారు. దీని వల్ల చికిత్స కష్టమవుతుందని తెలిపారు. ఈ క్యాన్సర్ అభివృద్ధి కావడానికి అనేక అంశాలు దోహదపడతున్నాయని చెప్పారు. పొగాకు వినియోగం (ధూమపానం, నమలడం రెండూ), అధిక ఆల్కహాల్ వినియోగం అన్నారు. ఇవి ప్రాథమిక ప్రమాద కారకాలన్నారు. పొగాకు ఉత్పత్తుల్లో ఉండే కార్సినోజెన్స్ (క్యాన్సర్ కలిగించే రసాయనాలు) నోరు, గొంతుక, వాయిస్ బాక్సులోని కణాలను నాశనం చేస్తాయన్నారు. ఈ ప్రభావం దీర్ఘకాలంలో క్యాన్సర్‌ను కలిగిస్తుందన్నారు. ధూమపానం, మద్యపానం కలయిక ఈ ప్రమాదాన్ని మరింత పెంచుతుందన్నారు. పొగాకు, మద్యం వల్ల కాకుండా, హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్పీవీ) కూడా ఇటీవల తల, మెడ క్యాన్సర్లకు ప్రధాన కారణంగా మారుతుందన్నారు. ఇది ముఖ్యంగా గొంతు వెనుక భాగాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. ఈ హెచ్పీవీ బారిన పడుతున్న వారు ధూమపానం, మద్యపానం అలవాటు లేని, ఆరోగ్యంగా ఉన్న యువత ఉండటం గమనార్హం అన్నారు. ఇది క్యాన్సర్ గురించి ముందుగానే పరీక్షలు చేయించుకోవడం, ప్రివెన్షన్ చర్యలు తీసుకోవడం ఎంత ముఖ్యమో సూచిస్తుందని తెలిపారు. ఈ క్యాన్సర్ లక్షణాలను నిర్లక్ష్యం చేయడానికి అనేక కారణాలు కలవన్నారు. గొంతు నొప్పి వంటి లక్షణాలను జలుబు, అలర్జీగా భావిస్తున్నారన్నారు. దీంతో వైద్య సలహా తీసుకోవడంలో ఆలస్యం జరుగుతుందన్నారు. కొందరు క్యాన్సర్ అని తెలిసినా భయంతో వైద్య పరీక్షలు చేయించుకోవడం లేదన్నారు. కొంతమంది వ్యక్తులు లక్షణాలు వాటంతట అవే తగ్గిపోతాయని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఈ క్యాన్సర్‌కు సంబంధించిన నిర్దిష్ట లక్షణాలపై అవగాహన లేకపోవడం వల్ల కూడా సరైన సమయంలో గుర్తించడం లేదన్నారు. దగ్గు, గొంతు నొప్పి వంటి హెచ్చరిక సంకేతాలు పట్టించుకోకపోవడం వల్ల క్యాన్సర్ తీవ్ర స్థాయికి చేరే వరకు చికిత్స ప్రారంభం కావడం లేదన్నారు. ఈ క్యాన్సర్ చికిత్స దాని దశ, స్థానం ఆధారంగా మారుతుందన్నారు. ప్రారంభ దశల్లో ఉన్న క్యాన్సర్ సాధారణంగా శస్త్రచికిత్స (సర్జరీ), రేడియేషన్ థెరపీతో నయం చేయవచ్చన్నారు. మరింత అధికంగా ఉంటే, ఈ చికిత్సతో పాటు కీమోథెరపీ అవసరం అవుతుందన్నారు. తీవ్రమైన స్థాయికి చేరిన క్యాన్సర్లకు రోగి శరీర రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేసే ఇమ్యూనోథెరపీ ఆశాజనకంగా ఉంటుందన్నారు. సీఏఆర్-టీ సెల్ థెరపీ (ఇమ్యూన్ సెల్‌లను లక్ష్యంగా మార్చే విధానం) వంటి ఆధునిక చికిత్సలు కూడా పరిశోధనలో ఉన్నాయన్నారు. ఈ క్యాన్సర్‌ను నివారించడంలో ముందస్తు జాగ్రత్తలు కీలకమన్నారు. ధూమపానం, మద్యపానం తగ్గించడం, హెల్త్ చెకప్‌లను నిరంతరం చేయించుకోవడం ద్వారా క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని చాలా వరకు తగ్గించవచ్చన్నారు. ప్రారంభ దశలో గుర్తించి వైద్యం అందిస్తే మెరుగైన ఉంటాయన్నారు.

# వీర జవాన్లకు వందనం ...

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఉగ్రవాదాన్ని అంతం చేయడంలో విరోచిత పోరాటాన్ని చూపుతున్న జవాన్లకు వందనమని, భారత ప్రభుత్వం ఉగ్రవాదుల అంతంలో రాజీ పడకూడదని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ అన్నారు. పాకిస్తాన్ తో జరిగుతున్న పోరులో అమరులైన జవాన్లకు తన ఘన నివాళి అని అన్నారు. కుటిల బుద్ధి కలిగిన పాకిస్తాన్ నక్కజిత్తులను, భారత్ ప్రధాని నమ్మవద్దని అన్నారు. 140 కోట్ల మంది ప్రజల చిరకాల వాంఛ అయిన పిఓకే స్వాధీనంలో ప్రభుత్వం పట్టుదలగా ఉండాలని అన్నారు. 1972లో పాక్ తో జరిగిన యుద్ధంలో నాటి ప్రధాని ఇందిరా గాంధీ తెగువను ప్రస్తుత నరేంద్ర మోదీ మరోమారు చూపాలని కోరారు. జమ్మూ కాశ్మీర్ సమస్యలో అమెరికా మధ్యవర్తిత్వం దేశానికి అవసరం లేదనే విషయాన్ని నరేంద్ర మోదీ గట్టిగా ప్రపంచానికి చెప్పాలని అన్నారు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ విషయంలో రాజీ పడవద్దు అని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పహల్గాం దాడిలో పాల్గొన్న ఉగ్ర ముష్కరులను వేటాడి సంహరించాలని చెప్పారు. ఉగ్రవాదుల తయారీకి అడ్డాగా మారిన పాకిస్తాన్ కు బుద్ధి చెప్పే సమయం ఇదేనని అన్నారు. పాకిస్తాన్ పై ఆంక్షలు విషయంలో బిజెపి ప్రభుత్వం వెనకడుగు వేయొద్దని అన్నారు. దేశ సమగ్రతను కాపాడటంలో భారతీయులం అందరం ఒకటేనని అన్నారు. పోరాడుతున్న జవానులకు భారత జాతి యావత్తు అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## డాక్టర్ విమల్ రాజ్ మాథుర్ కు గ్లోబల్ ఏపెక్స్ అవార్డు

### - మీడియా, సంస్కృతి, సృజనాత్మక రంగాల కోసం ఐదు వేల కోట్ల పెట్టుబడి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: గ్లోబల్ బిజినెస్, ఆవిష్కరణలు, సాంస్కృతిక రంగాలలో చేసిన విశేష కృషికి గ్రాడియెంట్ ఇన్ఫోటైన్మెంట్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విమల్ రాజ్ మాథూర్ గ్లోబల్ ఏపెక్స్ అవార్డ్ 2025 పురస్కారాన్ని అందుకున్నారు. ఇటీవల నిర్వహించిన వేడుకలో ఈ అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం, మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికాలో ఐదు వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నామని చెప్పారు. ఈ పెట్టుబడి మీడియా, సంస్కృతి, సృజనాత్మక రంగాల కోసం ఉపయోగించనున్నామని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరెంజ్ ఎకానమీ ఆలోచనకు ప్రేరణగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. దేశ సాంస్కృతిక రంగ అభివృద్ధికి ఇది దోహదం చేయనుందన్నారు. ఈ పెట్టుబడి మెరుగైన మీడియా వ్యాపారాలు, గ్లోబల్ స్టోరీ టెల్లింగ్, సృజనాత్మక పరిశ్రమల ప్రోత్సాహంపై దృష్టి పెట్టనుందన్నారు. భారత ఆరెంజ్ ఎకానమీ మన తదుపరి అభివృద్ధి విప్లవానికి ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. దీనిలో భాగం కావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. గ్రాడియెంట్ ఇన్ఫోటైన్మెంట్ లిమిటెడ్ ప్రస్తుత విలువ రూ.3.5 బిలియన్లు అన్నారు. సినిమా, ఓటీటీ, సంగీతం, డిజిటల్ వేదికలపై తన కార్యకలాపాలను విస్తరించిందని పేర్కొన్నారు. కంపెనీ పాన్ ఇండియా చిత్రం 'అభయా' మహిళ సాధికారతకు ప్రాధాన్యం ఉన్న చిత్రంగా నిలవనుందన్నారు. గ్రాడియెంట్ ఏషియన్ ఫ్యాషన్ టూర్ - ఇండియా ఎడిషన్ ప్రకటించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రాజ్ కుమార్ ఆనంద్, ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం ఇన్నోవేషన్ అటాషే మాయా షెర్మన్, గాంబియా రిపబ్లిక్ రాయబారి ముస్తాఫా జవారా పాల్గొన్నారు.

# అమ్మతనం ఓ వరం: బండారు

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్ ఆఫ్ మహారాష్ట్రా నుండి డాక్టర్ బండారు సుజాత శేఖర్ మాతృ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బండారును సంస్థ ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా ఆమె సందేశం ఇచ్చారు.మహారాష్ట్రా థానే లో సత్కారం పొందారు. అమ్మ అన్న కమ్మని ఆ పిలుపే చాలులే..అనుభందానికి ఆత్మీయత కు అమ్మ మారురూపం.పుట్టిన భూమి కూడా అమ్మ లాంటిదే అని బండారు అన్నారు. .ఆడ పిల్లలు నేటికీ అవమానాలకు నిరాధారణకు గురికావడం బాధాకరమని అన్నారు.బిడ్డకు జన్మనిచ్చిన అమ్మ పడే ప్రసవ వేదన మాటల్లో చెప్పలేమని తెలిపారు.బంధాలు. బాధ్యతే కానీ అదృష్టమే కానీ భారం కాదని అన్నారు.ఇంటిలో మహిళకు కుటుంబ సభ్యులు నుండి సహకారం ప్రేమ అందాలని అన్నారు.ఎఫ్ టాం సంస్థ నిర్వాహకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గంజి జగన్ బాబు అధ్యక్షులు బీకే.అశోక్ ప్రధాన కార్యదర్శి బీ ఎమ్.సుభాష్ లను అభినందించారు.

# భూభారతి భూ సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక

## - ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి

## 129 దరఖాస్తులు స్వీకరణ రెవెన్యూ సదస్సులకు ప్రజల నుంచి మంచి స్పందన



రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి ధరకాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీవో ఉపేందర్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే,12):** భూభారతి చట్టం 2025 అమలులో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో రెవెన్యూ సదస్సులు ప్రగతిశీలంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం కీసర మండలంలోని రాంపల్లి, కుందన్ పల్లి రెవెన్యూ పరిధిలో జరిగిన భూభారతి అవగాహన సదస్సుల్లో ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, కీసర తహశీల్దార్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.సదస్సుల్లో భూభారతి చట్ట లక్ష్యాలను వివరించిన ఆర్డీవో, రైతుల భూ సమస్యలు, పట్టాదారుల హక్కులు, నమోదుకు సంబంధించిన అంశాలపై సమగ్రంగా చర్చించారు. రైతులు, గ్రామస్తులు అడిగిన ప్రశ్నలకు సున్నితంగా స్పందించి స్పష్టమైన సమాధానాలు ఇచ్చారు.

**దరఖాస్తుల స్వీకరణ పై దృష్టి:**

ఈ సమావేశంలో రాంపల్లి పరిధిలో 89, కుందన్ పల్లి పరిధిలో 40 దరఖాస్తులు %-% మొత్తంగా 129 దరఖాస్తులు స్వీకరించామని అధికారులు తెలిపారు. ఆయా దరఖాస్తులను భూభారతి పోర్టల్‌లో నమోదు చేసి, తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని భూభారతి టీమ్ సభ్యులకు ఆర్డీవో సూచనలు చేశారు. హెల్ప్‌డెస్క్ సిబ్బంది రైతులకు సహాయం అందించాలని ఆదేశిస్తూ, తహశీల్దార్ అశోక్ కుమార్ ప్రజల స్పందనపై సంతృప్తి వ్యక్తం చేశారు. సదస్సుల నిర్వహణ తీరును పర్యవేక్షించి, అధికారులకు మరిన్ని మార్గనిర్దేశాలు చేశారు. ఈ సదస్సులో రెవెన్యూశాఖ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై చురుకుగా పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివేత



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 12 )**

అక్రమంగా తరలిస్తున్న 49 గోవులను హిందూ సంఘాల నాయకులు, బిజెపి, ఆర్ఎస్ఎస్ నాయకులు పట్టుకున్నారు. విరాల ప్రకారం... కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల శివారులో కొందరు వ్యక్తులు గోవులను ఒక దగ్గర నిల్వ చేసినారనే సమాచారంతో అక్కడికి చేరుకున్న హిందూ సంఘాల నాయకులు గోవులను విడిపించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు మాట్లాడుతూ... గోవులను తరలించేందుకు యత్నించిన వారిపై వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గోవులన్నింటినీ తాండూరు పరిధిలోని కరణ్ కోట్ గౌరీ శంకర్ ఆలయంలోని గోశాలకు తరలించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్, హిందూ సంఘాల నాయకులు రగోతమ ఆచారి, గాదె మహిపాల్ ముదిరాజ్, కాంగారి ఆంజనేయులు, భీమయ్య, హనుమంతు తదితరులు ఉన్నారు.



## జొన్న పంట దిగుబడి అంచనా...

**మోమిన్ పేట్, మేజర్ న్యూస్ (మే 12):**



మండల పరిధిలోని అమ్రాది కలన్ గ్రామానికి చెందిన రైతు సంగమేశ్వర్ సాగు చేసిన జొన్న పంటను ఏఎస్ఓ సందీప్ రెడ్డి సమక్షంలో వికారాబాద్ ప్లానింగ్ అధికారి మురళి జొన్న పంట దిగుబడి అంచన వేసినట్లు తెలిపారు.రైతు సాగు చేస్తున్న జొన్న పంటలో 5/5 మీటర్లలో జొన్న పంటను తీసుకుంటే 35 కేజీలు వచ్చిందన్నారు.అందులో ఎకరానికి పచ్చిధాన్యం 50 క్వింటాళ్లు వచ్చినజొన్న పంట దిగుబడి అంచనా వేశామన్నారు.మారుతున్న వాతావరణ పర్యావరణల దృష్ట్యా రైతులు పంటను సాగును వ్యవసాయ అధికారులు సూచన మేరకు పంటలను సాగు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## బునియాదిగాని కాలువలో నీటి విడుదల తాత్కాలికంగా నిలిపివేత...

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే,12):**

మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని ఘట్కేసర్ మండలంలోని ఏదులాబాదు, మాదారం గ్రామాల వద్ద నడిచే బునియాదిగాని కాలువ ద్వారా నీటి విడుదల తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు నీటిపారుదల శాఖ ప్రకటించింది.వార్షికంగా నిర్వహించే గేట్ల సంరక్షణ పనుల నిమిత్తం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కార్యనిర్వాహక ఇంజనీరు వివరించారు. ఈ మేరకు మే 10వ తేదీ నుండి జూలై 10వ తేదీ వరకు కాలువ ద్వారా సాగు నీరు విడుదల చేయబడదని స్పష్టం చేశారు.కాలువ ఆధారిత సాగు చేపడుతున్న రైతులు ఈ విషయాన్ని గమనించి ముందస్తుగా తమ వ్యవసాయ పనులకు తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. పరిరక్షణ పనుల సమయంలో రైతులు సహకరించాల్సిందిగా ఇంజనీరు కోరారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం..

### మాజీ సర్పంచ్ శాంతి తులసి రామ్

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 12 )**

నిరుపేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డల వివాహానికి అండగా ఉంటామని పటేల్ చెరువు తండా మాజీ సర్పంచ్ శాంతి తులసి రామ్ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని పోటిగడ్డ తండాలోవిస్లావత్ మరోనీ భాయ్, చందర్ నాయక్ కుమార్తె సవిత వివాహ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ శాంతి తులసి రామ్ అందిస్తున్న శాంతి కానుక కార్యక్రమంలో భాగంగా ఒక క్వింటాల్ సోనా బియ్యం, 15 కేజీల మంచి నూనె ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తండావాసులు లక్ష్మి, మాణిక్ నాయక్, శంకర్, సంతోష్, రాహుల్, లక్ష్మణ్, రాహుల్, నితిన్, అరుణ్, లక్ష్మీబాయి, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మీయ శుభాకాంక్షలు

**కీసర,మేజర్ న్యూస్,(మే 12):**

కీసర గుట్ట దేవస్థానం వంశపార్యంపర సభ్యులు, మాజీ ఎంపిటిసి తటాకం రమేష్ శర్మ దంపతులకు అభిమానులు పెద్దయెతున్న వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం రమేష్ శర్మ శైలజ దంపతుల 48వ వార్షికోత్సవం పురస్కరించుకుని కీసరగుట్ట ఆలయ మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు రాగుల రమేష్ ముదిరాజ్, మండల బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు పండుగ రాజలింగం ముదిరాజ్ లు వారికి నూతన వస్త్రాలు బహుకరించి ఆత్మీయతను పంచుకున్నారు. మంచి మనసున్న రమేష్ శర్మ దంపతులు నిండునూరేళ్లు అగోగ్యంగా, సంతోషంగా జీవించాలని రాగుల రమేష్ ముదిరాజ్ ఆకాంక్షించారు... విలేకరులతో మాట్లాడుతున్న ప్రహ్లాద్ రావు

